జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 15 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఎమ్మెల్యేల పంచాయితీలకు
# బాధ్యులెవరు

చంద్రబాబు నాయుడు ఇప్పుడు పదే పదే ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు

అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్యేలు సివిల్ తగాదాల్లో తలదూర్చడాన్ని తప్పుపడుతున్నారు.

ఇలా కూటమిలోని ప్రధాన పార్టీలకు చెందిన పెద్దలే పార్టీ గాడి తప్పినట్లు ఒప్పుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ ఎన్నికల్లో పనిచేయదు

ఖచ్చితంగా అది ప్రభుత్వంపైనే ప్రభావం చూపుతుంది



**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పదే పదే ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్యేలు సివిల్ తగాదాల్లో తలదూర్చడాన్ని తప్పుపడుతున్నారు. ఇలా కూటమిలోని ప్రధాన పార్టీలకు చెందిన పెద్దలే పార్టీ గాడి తప్పినట్లు ఒప్పుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే పక్కదారి పడుతున్న ఎమ్మెల్యేలను సెట్ చేయడానికే చంద్రబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఈ వ్యాఖ్యలు చేస్తుండవచ్చు. ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ ఎన్నికల్లో పనిచేయదు. ఖచ్చితంగా అది ప్రభుత్వంపైనే ప్రభావం చూపుతుంది. ఈ విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. ఎమ్మెల్యేలు పనితీరు ఎంత ముఖ్యమో.. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యుల పనితీరు కూడా అంతే ముఖ్యమన్నది మాత్రం గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఎన్నికలు జరిగి రెండేళ్లు దాటి పోయింది. ఇప్పుడు కూడా ప్రతిదీ గత ప్రభుత్వంపై నెపాన్ని మోపి కాలం గడిపేద్దామంటే కుదరని పని. అదే సమయంలో - మిగతా3లో

## మోదీ, నితీశ్‌పై ప్రజల నమ్మకానికి
# నిదర్శనం

బీహార్ ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ స్పందన

ఎన్డీఏ కూటమికి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

మోదీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఇది సంకేతమన్న సత్యకుమార్



**అమరావతి**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం దిశగా దూసుకెళుతుండటంపై ఆంధ్రప్రదేశ్ నుంచి స్పందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్డీఏ కూటమికి అభినందనలు తెలుపుతూ, ఇది ప్రధాని మోదీ నాయకత్వానికి లభించిన మద్దతుగా అభివర్ణించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ... బీహార్ ప్రజలు ప్రధాని - మిగతా3లో



## "టైగర్ అభీ జిందా హై"

- తిరుగులేని విజయంతో విమర్శకుల నోళ్లు మూయించిన నితీశ్ కుమార్
- బీహార్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీఏ ఘన విజయం దిశగా పయనం
- "టైగర్ అభి జిందా హై" నినాదాన్ని నిజం చేసిన ఫలితాల సరళి
- ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వానికే ప్రజల పట్టం
- విమర్శలను తిప్పికొట్టి తన రాజకీయ పట్టు నిలుపుకున్న నితీశ్
- 'జంగిల్ రాజ్' నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించిన నేతగా చెరగని ముద్ర

## అభివృద్ధికి మార్గం
# పెట్టుబడులు

పరిశ్రమల కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్

సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా దేశాల నుంచి సదస్సుకు రావడం సంతోషం

వేగంగా అనుమతులిస్తాం...

అవసరమైన మేరకు భూములిస్తాం

సీఐఐ భాగస్వామ్య సదస్సు తొలి ప్లీనరీలో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం**

పరిశ్రమల ఏర్పాటు కోసం 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉంచామని, మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పని చేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, భాగస్వామ్యాలే అభివద్ధికి మార్గమని స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దని నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశామని అన్నారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు శుక్రవారం నిర్వహించిన ప్లీనరీ సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావటం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే - మిగతా3లో



## బిహార్‌లో అతిపెద్ద పార్టీగా బీజేపీ

- ప్రధాని మోదీ ట్వీట్
- ఎన్డీఏ విజయభేరి మోగించింది
- బిహార్‌లో ఎన్డీయే విజయం అపూర్వం, చరిత్రాత్మకం
- ప్రతిపక్షాల అబద్ధాలను మా కార్యకర్తలు తిప్పికొట్టారు.

## సంపద సృష్టిస్తేనే
# పేదరిక నిర్మూలన సాధ్యం

సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే ఏపీ ప్రభుత్వం ఆచరిస్తోంది

అభివృద్ధికి -సంక్షేమానికి సీఎం చంద్రబాబు రోల్ మోడల్

విశాఖ సీఐఐ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**విశాఖపట్నం**

సంపద సృష్టిస్తేనే పేదరిక నిర్మూలన సాధ్యం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. విశాఖలో శుక్రవారం ప్రారంభమైన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోంది. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, - మిగతా3లో




## భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికే లాభం

- విశాఖలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్
- భారత్‌తో భాగస్వామ్యం ప్రపంచానికి మేలు చేస్తుందన్న పీయూష్ గోయల్
- విశాఖ సీఐఐ సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు
- పెట్టుబడులకు భారత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్న చంద్రబాబు
- తూర్పు తీరంలో ఏపీ ఒక ముఖద్వారం లాంటిదని ముఖ్యమంత్రి వ్యాఖ్య
- తమది డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వమన్న మంత్రి నారా లోకేశ్
- సాంకేతికత, విశ్వాసం, సామర్థ్యంపైనే భారత్ దృష్టి సారించిందని గోయల్ వెల్లడి

# స్కై ల్యాండ్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 14** చింతకొమ్మదిన్నె మండలం, సీఎంఆర్‌పల్లెలోని స్కై ల్యాండ్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం విభిన్న క్రీడాపోటీలను నిర్వహించగా, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాలలో సజీవంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులను ప్రత్యేకంగా అలరించాయి. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14ను ప్రతి సంవత్సరం బాలల దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ మాట్లాడారు. పిల్లలపై నెహ్రూ గారి అపారమైన ప్రేమను స్మరించుకుంటూ, విద్యార్థులు ఉత్తమ విద్యను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే సజ్జన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. "పిల్లలే దేశ భవిష్యత్తు" అనే నెహ్రూ బోధనను గుర్తుచేసి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరసింహులు, ప్రిన్సిపల్ శివకుమార్, ఉపాధ్యాయులు ఎం.రాజా, వాహీద్, పెద్ద బాబయ్య, పి.వరలక్ష్మి, వై. వెంకటలక్ష్మి, కీర్తన, గౌస్ బాషా, నూర్జహాన్, ఏ.వరలక్ష్మి, వి.శివ మురళి, ఎన్. వెంకటరమణ, ఎం.వరలక్ష్మి, డి.శ్రీకాంత్, కే.ప్రవళిక, యం.వి.దుర్గాదేవి, కే.లక్ష్మీదేవి, విశ్వనాథ్, రాము తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాలు వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు యుపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) కోసం ఉచిత శిక్షణా కార్యక్రమం

**అన్నమయ్య జిల్లా నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. యుపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) కోసం ఉచిత శిక్షణా కార్యక్రమంను ప్రారంభిస్తున్నట్టు జిల్లా సంక్షేమ సాధికారిక అధికారి దామోదర్ రెడ్డి తెలిపారు.విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్స్లో శిక్షణ తరగతులు జరుగనున్నాయి. శిక్షణ కాలం: 10-12-2025 నుండి 10-04-2026 వరకు. శిక్షణ గురుకులాల తరహాలో నిర్వహించబడ, ఉచిత వసతి భోజన సౌకర్యాలు కల్పించబడతాయన్నారు.మొత్తం 340 సీట్లు ఉండగా, ఎంపిక స్క్రీనింగ్ పరీక్ష మెరిట్ ఆధారంగాజరుగుతుంది.సీట్లలో 33% మహిళలకు రిజర్వేషన్ ఉంది.అర్హులైన నిరుద్యోగ యువత నవంబర్ 16, 2025 నుండి ప్రారంభమయ్యే ఆన్లైన్ ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.వెబ్‌సైట్:

## హోంగార్డు కుటుంబానికి రూ.30 లక్షల ప్రమాద బీమా చెక్కు

**అండగా ఉంటామని జిల్లా ఎస్పీ ధీరజ్ భరోసా**



**రాయచోటి, నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఆగస్టు 18న ముదివేడు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు బి. ఈశ్వర్ నాయక్ 323) కుటుంబానికి రూ. 30,00,000 ప్రమాద బీమా చెక్కును జిల్లా ఎస్పీ ధీరజ్ శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ బాధిత కుటుంబ సభ్యుల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించే హోంగార్డు అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. హోంగార్డు కుటుంబానికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ యం.శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం.పెద్దయ్య, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు కౌంటర్ హెడ్ ప్రదీప్, మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ రవూఫ్, గవర్నమెంట్ ఆర్ఎం రాజేష్, శాలరీ అకౌంట్ మేనేజర్ హరినాథ్‌హాజరయ్యారు.అలాగే హోంగార్డు ఇంచార్జి ఆర్ఎస్ఐ శ్రీను, ఏఆర్ఎస్ఐ బాలాజీ, హెచ్1 క్లర్క్ గణేష్, పలువురు హోంగార్డులు మరియు బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**ప్రతి వారం ప్రజా దర్బార్ నిర్వహిస్తాం**



**రాజంపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేసారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు చమర్తి ప్రజా అర్జీ సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపికగా విని అయన వారి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.ఆయన మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించెందుకు ప్రతి వారం సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.అర్జీల సమస్యలను బట్టి సంబంధిత అధికారులకు పంపించి నమస్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా అర్జీలు వచ్చాయని, భూ ఆక్రమణలు,భూమి ఆన్లైన్ సమస్యలు, పెన్షన్లు,ఇళ్ల స్థలాలు సంబంధించి ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ వారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**రాయచోటి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి మండలం సిబ్యాల గ్రామంలో రైతు సేవా కేంద్రం ద్వారా సబ్సిడీ ఉలవ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ బోడిరెడ్డి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ప్రత్యామ్నాయ పంటగా ఉలవ సాగు రైతులకు లాభదాయకమని చెప్పారు. ప్రభుత్వం 10 కిలోల ప్యాకెట్‌ను 80% సబ్సిడీతో అందించగా, రైతులు కేవలం ?112 మాత్రమే చెల్లించి విత్తనాలు పొందవచ్చని పేర్కొన్నారు. రైతు శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని బోడిరెడ్డి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** రాయచోటి మండలం మాధవరం గ్రామ పరిధిలోని మూల గంగమ్మ తల్లి గుడి నుంచి మూలపల్లి లింకు రోడ్డు వరకు గురికాని వాళ్ళ పల్లి నుంచిమదేవండ్లపల్లి, పేయలవండ్ల పల్లి, కాటినేని వారిపల్లి, వెంకటాపురం గాలివీడు రోడ్డు వరకు లింకు రోడ్డు ఏర్పాటు చేయాలని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి గారికి వినతి పత్రాన్ని అందించారు. గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు సరిగ్గా రోడ్డు లేనందున ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకొని తెలుగుదేశం పార్టీ, గ్రామపార్టీ నాయకుల కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న అనంతరం వినతిపత్రాన్ని అందించారు.ఈ రెండు రోడ్లు పూర్తి అయితే మాధవరం నుంచి గాలివీడుకు మధ్య వ్యాపారం మరియు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు కాశినేని వీరమల్లు నాయుడు, మనోహర్ నాయుడు,రామలింగ రెడ్డి, కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## బద్వేల్ లో బిజెపి కార్యకర్తల సంబరాలు



**బద్వేల్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్)** బీహార్లో భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగరేసిన వేళ బద్వేల్ లో బిజెపి కార్యకర్తల సంబరాలు చేసుకున్నారు. బద్వేల్లో నాలుగు రోడ్ల కూడలిలో బాణాసంచ పేల్చి, మిఠాయిలు తినిపించుకుంటూ మోడీ, మోడీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ బీహార్ లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో పశ్చిమ బెంగాల్లో కూడా బిజెపి పార్టీ విజయాన్ని సాధిస్తాం అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 243 సీట్లకు గాను 200 సీట్లకు పైగా ఘన విజయం సాధించడం మామూలు విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు తిప్పలూరి రామసుబ్బారెడ్డి, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొలిశెట్టి పవన్, ఉపాధ్యక్షుడు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, ఉపాధ్యక్షురాలు తుడిమెల్ల వీరలక్ష్మి, ధర్మిశెట్టి శ్రీలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి, రేనాటి రామయ్య, తిరుపతి రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి.కె.దిన్నెలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 14 న్యూస్** సి.కె.దిన్నె శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని స్మరించుకున్నారు. ఆయన చిత్రపటానికి మండల ఎంఈఓ సుబ్బరాయుడు, ఎంఈఓ రమాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు నెహ్రూ జీవితం, ఆయన సిద్ధాంతాలను ప్రస్తావిస్తూ, పిల్లలపై నెహ్రూ చూపిన అపారమైన ప్రేమను గుర్తుచేశారు. పిల్లలను గులాబీలతో పోల్చిన 'చాచా నెహ్రూ' దేశవ్యాప్తంగా పిల్లల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి. ఇబ్రాహీం, పాఠకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నె గంగమ్మ దేవాలయం బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 14 న్యూస్** చింతకొమ్మదిన్నె శ్రీ గంగమ్మ దేవాలయంలో చైర్మన్ ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం అట్టహాసంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది. దేవాలయం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులకు అభినందనలు తెలియజేశారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసినవారు: చైర్మన్: సోముల మాధవరెడ్డి ధర్మకర్తల మండలి సభ్యులు: గుర్రాల రామకృష్ణ గజ్జల మహేశ్వరి కొడతల ఈశ్వరమ్మ హోసనపురం సరస్వతి బుక్కె కాంతమ్మ చెన్నంశెట్టి శ్రీనివాసులు కమ్మ సుబ్బారాయుడు పాలగిరి చెంద్రాయుడు పాణ్యం సుబ్రమణ్యం డి. గంగయ్య ఈ వేడుకలో మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాగిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్‌బాబు, మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్ మరియు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## డైట్ లో ఘనంగా బాలల దినోత్సవం




**రాయచోటి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవాన్ని రాయచోటి లోని డైట్ నందు శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం తెలిపారు. మొదట జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి డిఈఓ అధ్యాపక బృందంతో కలిసి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ బాలల హక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశంలో బాలల దినోత్సవాన్ని జరుపుకోవాలని జరుగుతోందన్నారు. నాణ్యమైన చదువుల ద్వారానే మానవాభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీలలో గెలుపొందిన ఛాత్రోపాధ్యాయులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమం లో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మడితాటి నరసింహారెడ్డి, అధ్యాపకులు, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజంపేటలో వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం




**రాజంపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** రాజంపేట లోని మున్నూరు, ఎర్రబల్లి ప్రాంతాలలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాష్ట్ర ఎస్ఇసి సభ్యులు చొప్పా ఎల్లారెడ్డి, పోలా శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరంగా మార్చే యోచనకు నిరసనగా ప్రజల నుంచి స్వచ్ఛందంగా సంతకాలు సేకరించారు. మున్నూరు, ఎర్రబల్లి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతకాలు చేసి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మాట్లాడుతూ"పేద ప్రజల చేరువలోకి తీసుకొచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం దారుణం. పేదోడి వైద్య విద్య, ఉచిత వైద్యం వ్యాపారం చేయాలనే కూటమి ఏకైక లక్ష్యం." అని విమర్శించారు.ప్రైవేటు మెడికల్ కాలేజీల నిర్వహణ పేదలకు భారీ భారం అవుతుందని, ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు అరికట్టాలని పిలుపునిచ్చారు.

# కొత్తపల్లి ఉర్దూ స్కూల్ నందు మొదటి భారత ప్రధాని జవహర్ లాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన





**హీబ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయాన మహమ్మద్ అలీ పఠాన్**

**రాయచోటి నవంబర్,14 (ప్రజా జ్యోతి)** తొలి భారత ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివని హీబ బ్లడ్ డోనార్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మయాన మహమ్మద్ అలీ పఠాన్ అన్నారు. నేడు కొత్తపల్లి ఉర్దూ స్కూల్ నందు స్కూల్ యాజమాన్యంతో కలిసి మొదటి భారత ప్రధాని జవహర్ లాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు పెన్నులను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన బలం భవిష్యత్తు అని గట్టిగా నమ్మేవారని, దేశ పురోగతి యువత భుజాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు.పిల్లల విద్యా ,సంక్షేమం , ఆరోగ్యం సమానత్వం కోసం చేసిన సేవలను భారత ప్రభుత్వం నవంబర్ 14ను అధికారికంగా బాలల దినోత్సవం గా ప్రకటించిందని పిల్లలకు గుర్తు చేశారు. నాటినుండి నేటి వరకు పిల్లలు సురక్షితమైన వాతావరణంలో చదువుకోవడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జీవితం ఒక్కరికి ఆదర్శమని ప్రతి ఒక్కరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మహమ్మద్ అలీ పఠాన్ కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు..

# తుగ్గలి లో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు





**పత్తికొండ కూలర్ పి,పులి శేఖర్**
**తుగ్గలి ఎస్ఐ ఎస్,బాల నరసింహులు**
**జొన్నగిరి ఎస్పై మల్లికార్జున**
**మద్దికేర ఎస్పై విజయ్ కుమార్ నాయక్**

**ప్రజా జ్యోతి తుగ్గలి** కర్నూలు జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పత్తికొండ రూలర్ సిఐ పి,పులి శేఖర్ తుగ్గలి ఎస్పై ఎస్, బాల నరసింహులు, జొన్నగిరి ఎస్పై ఎన్, మల్లికార్జున, మద్దికేర ఎస్పై విజయ్ కుమార్ నాయక్, మరియు సర్కిల్ సిబ్బంది తోటి తుగ్గలి లో ఎంపీడీవో ఆఫీస్ జంక్షన్ నందు వాహనాలు తనిఖీ నిర్వహించారు, భద్రత, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు మరియు సుదూర ప్రయాణీకుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తుగ్గలి లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాల బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు తదితర వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనాలు పత్రలను పరిశీలించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రయాణీకులు సురక్షితంగా బయటపడేందుకు అవసరమైన భద్రతా పరికరాలు వాహనాల్లో ఉన్నాయా లేదా అని తనిఖీ నిర్వహించారు మరియు డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం అయినది వాహనములకు సంబంధించి అన్ని డాక్యుమెంట్స్ ను కలిగి ఉండాలని లైసెన్స్ లేకుండా వాహనములు నడపకూడదని తెలియజేయడమైనది అతిక్రమించిన వాహనాలకు జరిమానాలు విధించారు.

## ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటా....

**సీనియర్ నాయకులకు పార్టీ గుర్తింపు పదవులు ఇస్తుంది...**

**కార్యకర్తలే పార్టీకి అధినాయకులు**

**కార్యకర్తలు సమన్యాయంతో గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలి...**

**తల్లి లాంటి తెలుగుదేశం పార్టీ.. కాపాడవలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉండాలి... ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**అనంతపురం నవంబర్ 14 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు, నేను అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో తెలుగుదేశం జెండా ఎగరవేసి, అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు, అధిష్టానం గుర్తించి, గ్రామ మండల నియోజకవర్గ స్థాయిలో ఎన్నుకొన్న కార్యకర్తలకు ఎమ్మెల్యే సురేంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రజా వేదికలు ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అభివృద్ధి కోసం దేశాలు తిరిగి లక్షల కోట్లు పెట్టబడును రాష్ట్రానికి తెస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి పార్టీ కార్యకర్తను తెలుగుదేశం పార్టీ గుర్తించి పదవులను అలంకరించిందన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి పనిచేసిన ప్రతి సీనియర్ నాయకులకు అధిష్టానం నామినేట్ పోస్టులను అలంకరిస్తుందన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసే పార్టీలకు అతీతంగా, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి, త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందడానికి కృషి చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం 15 సంవత్సరాలుగా అధికారంలో ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కొనసాగాలని లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రతి కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలన్నారు. మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రజా వేదికల ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. తల్లి లాంటి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం ప్రతి కార్యకర్తపై ఉందని, ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ శ్రీనివాస్ యాదవ్, కేక్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపాలిటీ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్ప, కన్వీనర్లు ధనుంజయ, శ్రీరాములు, శివన్న, టిఆర్ తిప్పే స్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాండ్లపల్లిలో ట్రాక్టర్ మిల్లర్ కిందపడి బాలుడు మృతి




**సంబేపల్లి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గాండ్లపల్లిలో శుక్రవారం సాయంత్రం జరిగిన దుర్ఘటనలో 8వ తరగతి చదువుతున్న బాలుడు షణ్ముఖ వెంకట సాయి (13) మృతి చెందాడు. ఇంటి వద్ద ట్రాక్టర్ పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు మిల్లర్ కింద పడిపోయిన అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారంతో చేరుకున్న సంబేపల్లి పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ వ్యక్తికి గాయాలు



**రాయచోటి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** రాయచోటి పట్టణం చలంపల్లె రింగ్ రోడ్డులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా లక్కిరెడ్డిపల్లి మండలం రెడ్డివారిపల్లెకు చెందిన కావలి నాగేంద్ర శుక్రవారం తీవ్రంగా గాయపడ్డారు. సుండుపల్లెలోని హౌసింగ్ శాఖలో పనిచేస్తున్న నాగేంద్ర పని ముగించుకుని స్వగృహానికి బైక్‌పై వస్తుండగా చలంపల్లె వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయని స్థానికులు తెలిపారు. గాయపడిన నాగేంద్రను అక్కడున్న వారు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## 20 ఎర్రచందనం దుంగలతో ఇన్నోవా స్వాధీనం



**సుండుపల్లి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** శేషచల అడవుల నుంచి అక్రమంగా ఎర్రచందనం నరికి రవాణా చేస్తున్న స్మగ్లర్లపై అటవీ సిబ్బంది దాడి చేసి 20 ఎర్రచందనం దుంగలు, ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయ రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.అన్నమయ్య డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్ ఆదేశాలు, మదనపల్లి సబ్ డీఎఫ్ఓ ఎస్. శ్రీనివాసులు సూచనల మేరకు రేంజ్ అధికారి వై.సి. రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది తాటిగుంటపల్లి వద్ద గస్తీ నిర్వహిస్తున్నారు. అదే సమయం లో ఒక వాహనం వచ్చినట్లు గమనించి ఆపడానికి ప్రయత్నించగా ఆగకపోవడంతో వెంటాడి సిద్ధారెడ్డిగారిపల్లి వద్ద వాహనాన్ని నిలిపారు.వాహనంలో ఉన్న ఇద్దరు స్మగ్లర్లు పరారైనట్లు తెలిపారు. వాహనాన్ని పరిశీలించగా 626 కిలోల బరువున్న 20 ఎర్రచందనం దుంగలు, ఇన్నోవా (నెం. 03 5813) బయటపడ్డాయి. దుంగలు, వాహనం కలిపి విలువ సుమారు ?10 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ దాడిలో సానిపాయ ఎఫ్ఎస్ఓ రజనీ, ఎఫ్‌బిఓ లీలాశ్రీహరి, సానిపాయ స్ట్రైక్‌ఫోర్స్ సిబ్బంది, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా

**నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**




**రాజంపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక,మీరు గెలిపిస్తేనే పార్టీ గెలుస్తుంది అని,తెలుగుదేశం పార్టీ నాయకులను,కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు నియోజకవర్గ స్థాయి రాష్ట్ర,పార్లమెంట్, మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ అధ్యక్షులు,కన్వీనర్లతో పార్టీ సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. నిజాయితీ నిబద్ధతతో పని చేసే వారికి నేను ఎల్లప్పుడూ ఉంటానని,పార్టీ అధిష్టానం అప్పజెప్పిన బాధ్యతలను సమిష్టి కృషితో నెరవేరుద్దాం అని పార్టీ శ్రేణులకు అయన పిలుపునిచ్చారు. టిడిపి ఆవిర్భావం ప్రజల మన్ననలు పొందిన పార్టీగా నిలవడానికి కారణం పార్టీ కార్యకర్తల కష్టమేనని,త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సత్తా చాటే సమయం ఆసన్నమైనదని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు,పార్లమెంట్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మండల క్లస్టర్ ఇన్చార్జ్ లు, యూనిట్ ఇన్చార్జ్ లు గ్రామ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల విద్య పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ




**రాయచోటి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** విభిన్న ప్రతిభావంతుల విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎల్ నాగయ్య తెలిపారు. శుక్రవారం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయచోటి నియోజకవర్గం లోని పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల కొరకు సమ్మిళిత విద్య సమన్వయకర్త కే జనార్దన్ ఆధ్వర్యంలో నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ నేపథ్యంలో 200 మంది పైగా విభిన్న ప్రతిభావంతులు నిర్ధారణ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో సుబ్రహ్మణ్యం శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గతంలో కంటే నేడు ప్రభుత్వం రవాణా, ఎస్కార్ట్, స్టైపండు. ఇంటి వద్ద విద్య లకు రెట్టింపు అలవెన్సు అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పిల్లల తల్లిదండ్రులు పాఠశాలలకు వెళ్లే విధంగా చూడాలని కోరారు. నిర్ధారణ పరీక్షలకు హాజరైన విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ స్కూటర్, ట్రై సైకిల్, వీల్ చైర్స్, రోలేటర్స్, చంక కర్రలు, వినికిడి యంత్రాలను నెల రోజుల్లోగా ఆలింకో ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ వెంకట్రామయ్య, జి సి డి ఓ సుమతి, ఏ ఎస్ ఓ అసదుల్లా ఎంఈఓ లు ఆంజనేయ నాయుడు, జై చంద్ర , అలీమ్ కో వైద్యులు శివాసిస్, శివ ప్రకాష్, ఆడియాలజిస్ట్ మమత, సమ్మిళిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో "చాచా" నెహ్రూ జన్మదిన వేడుకలు




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 14 న్యూస్** చింతకొమ్మదిన్నె మండలం సి.యం.ఆర్.పల్లిలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూబాలల దినోత్సవం భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే విశేష దినమని తెలిపారు. పిల్లలను ఎంతో ప్రేమించిన నెహ్రూ గారిని చిన్నారులు స్నేహంగా "చాచా" అని పిలిచేవారని గుర్తుచేశారు. పిల్లల అమాయకత్వం, కలుషితం లేని ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో ఇష్టమై ఉండేవని రమేష్ పేర్కొన్నారు. ఆయన తన పుట్టిన రోజును చిన్నారులతో కలిసి ఆనందంగా జరుపుకునే వారు అని తెలిపారు.

## నాగిరెడ్డిపల్లెలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల ప్రారంభం



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి, నవంబర్ 14 న్యూస్.** 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా నాగిరెడ్డిపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 14 నుండి 20 వరకు సహకార వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఆవరణలో సంఘ చైర్‌పర్సన్ గంధం మోహన్ బాబు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. సంఘాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కంప్యూటరీకరణ చర్యలు చేపట్టిందని, కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తున్నాయని ఆయన తెలిపారు. సంఘ అభివృద్ధి దిశగా ఇలాంటి కార్యక్రమాలను మరింత వేగంగా కొనసాగిస్తామని వెల్లడించారు. అనంతరం సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ బి.వి. సుబ్రహ్మణ్యం సభ్యులతో సహకార ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంఘ సీఈఓ పి. రవిశంకర్ రెడ్డి, సిబ్బంది, అలాగే రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లీవ్ పై వెళ్లిన చీడివలస గ్రామ ఉపాధ్యాయుడు
# రెండు సంవత్సరాలుగా భాషవాలంటీర్ విద్యార్థులకు దిక్కు

**30.మంది విద్యార్థులు ఉపాధ్యాయుడు కోసం ఎదురుచూపు.**
**అనంతగిరి మండలంలోనాశనంఅవుతున్న విద్యావ్యవస్థ.**




**అనంతగిరి మండలం. నవంబర్ 14. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అనంతగిరి మండలంలో విద్యా వ్యవస్థ. ఉపాధ్యాయుల పనితీరు.మండల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం.పర్యవేక్షణ లోపంపై అనేక ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలంలంగుపర్తిపంచాయతీ పరిధి చీడివలస గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు ఉన్నత విద్య అవసరం నిమిత్తం రెండు సంవత్సరాలు సెలవు పై వెళ్లారని అప్పటినుండి నేటి వరకు ఉపాధ్యాయుని నియమించలేదని గ్రామస్తులు విద్యార్థి సంఘం నాయకులుబడ్నాయినిచంటి. బూడిద మాధవరావులకు ఫిర్యాదు చేయడంతో విద్యార్థి సంఘం నాయకులు చీడివలసపాఠశాలను సందర్శించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి ఉపాధ్యాయుడు సుదీర్ఘ సెలవు ప్రశ్నించారుపై వెళితే వెంటనే పాఠశాలకు మరో ఉపాధ్యాయుని నియమించవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులకు లేదా అని నాయకులు ప్రశ్నించారు చీచీటీ వలస పాఠశాలలో చీడివలస పాఠశాలలో 30 మంది విద్యార్థులు ఉన్నారని రెండు సంవత్సరాలుగా సరైన విద్యాబోధన లేక గిరిజన విద్యార్థి బిడ్డలు కనీస చదువుకు నోచుకోలేని దుస్థితి మండల విద్యాశాఖ అధికారులు కల్పించడం చాలా దురదృష్టకరమైన విషయమని విద్యార్థి నాయకులు చంటి చంటి.మాధవరావు. ఆవేదన వ్యక్తంచేశారు ఈ మధ్యకాలంలో విద్యావ్యవస్థ పనితీరుపై గ్రామాలలో ఉన్న పాఠశాలను విద్యార్థి సంఘం బృందం సందర్శించగా ఏ ఒక్క ఉపాధ్యాయుడు వారి.వారి విధులు సక్రమంగా నిర్వహించకుండా సంవత్సరాల తరబడి విధులకు ఎగనామం పెడుతున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారని శు క్రవారం నాడు స్థానిక విలేకరులకు సమాచారం . అందించారు. మండలంలో ఉపాధ్యాయ వ్యవస్థలేదని. అరకొర చదువుకున్న యువకులనుసొంతంగావాలంటరీలను నియమించుకున్న వ్యవస్థ ఉందని విద్యా వ్యవస్థ ఒక మాఫియాగా మారిందని తీవ్రంగా ఆరోపించారు. ఎక్కడికి వెళ్ళినా ఉపాధ్యాయుల పనితీరుపై ఫిర్యాదులు అనేకం వస్తున్నాయని విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వలన విద్య వ్యవస్థ కుంటుపడిందని ప్రజల ఫిర్యాదులను కూడా సంబంధిత అధికారులు స్వీకరించడం లేదని చీడివలస పాఠశాల విద్యార్థులు ప్రస్తుతం తల్లిదండ్రులతో పశువులు. మేకల కాపులకు వెళ్ళిపోతున్నారని ఈ దృశ్యం విద్యార్థి సంఘం బృందం పాఠశాలను సందర్శించినప్పుడు కనబడుందని చంటి తెలిపారు. వాస్తవాలను పత్రికల ద్వారా సమాజానికి తెలియపరిస్తే విద్యార్థి సంఘం నాయకుల ఆరోపణలో వాస్తవం లేదని మండల విద్యాశాఖ అధికారి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను రుజువులతో సహా అధికారులకు అందించగలమని సవాల్ విసిరారు. గిరిజన బిడ్డలు విద్యకు దూరమవుతుంటే విద్యార్థి సంఘం చూస్తూ ఊరుకోదని జిల్లా వ్యాప్తంగా విద్యా పోరాటం చేస్తామని అన్నారు. ఇప్పటికే అనంతగిరి మండల విద్యాశాఖ పనితీరుపై స్పెషల్ కలెక్టర్ కు విద్యార్థి సంఘం ఫిర్యాదు చేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి పరిస్థితి వివరించి వాస్తవాలను తెలియపరుస్తామని బడికి వెళ్ళవలసిన గిరిజన బిడ్డలు అడవులకు వెళ్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అంతేకాకుండా నాడు నేడు కింద పూర్తిస్థాయి పాఠశాల నిర్మాణాల కోసం లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేస్తే కొందరు ఉపాధ్యాయులు నిధులు దుర్వినియోగం చేసి పాఠశాల నిర్మాణాలు చేయలేదని ఇటువంటి గోరాది ఘోరమైన సంఘటనలు కళ్ళకు కనబడ్డాయని వాస్తవాలను ప్రశ్నించే నాయకుడు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు.విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై విద్యను నాశనం చేస్తున్నారని మాఫియా విద్య నడుస్తుందని జై భారత్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని జై భారత్ పార్టీ యువ నాయకుడు చంటి తెలిపారు.


# ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకల కార్యక్రమం....




**చాగలమర్రి , నవంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు సందర్భంగా చాగలమర్రిలోని శ్రీ చైతన్యభారతి ఉన్నత పాఠశాల నందు చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పొన్నంపల్లి మల్లికార్జున రావు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు రసూల్ మరియు జావీద్ లు జవహర్ లాల్ నెహ్రూ గురించి దేశం కోసం ప్రధానమంత్రిగా ఉండి ఆయన చేసిన సేవలు గురించి త్యాగాల గురించి పిల్లలకు సవివరంగా తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు ఎల్లప్పుడూ క్రమశిక్షణ ముఖ్యమని, క్రమశిక్షణ ఉండి సక్రమంగా విద్యను నేర్చుకునే వారు కచ్చితంగా జీవితంలో ఉన్నత స్థాన లో ఉంటారని, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఎవరికైనా ఓర్పు మరియు సహనం చాలా అవసరమని తెలియజేశారు. జవహర్లాల్ నెహ్రూ కూతురు ఇందిరా ప్రియదర్శిని గురించి కూడా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.పాఠశాల నందు పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందులో గెలుపొందిన పిల్లలకు పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరావు, ప్రధానో పాధ్యాయులు మహమ్మద్ రఫీ మరియు బాలయ్య బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబిద్దాం
# అనారోగ్యానికి దూరంగా ఉందాం

**డాక్టర్ జి రాజేష్ కుమార్**



**బద్వేల్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తొట్టిగారిపల్లి మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నందు ప్రపంచ షుగర్ దినోత్సవం సందర్భముగా ర్యాలీలు సమావేశాలు జరపడమైనది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి. రాజేష్ కుమార్ డాక్టర్ జై.వినయ్ కుమార్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొని,ఈరోజు మన జీవనశెలిలో జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయని ఆహార అలవాటులో మార్పులు వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, చెడు అలవాట్లు రక్తపోటు మధుమేహము గుండె జబ్బులు కాలేయము, మూత్రపిండాలు ఊపిరితిత్తులు మెదడు సమస్యలు మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారమవుతున్నాయని మన ఆరోగ్య మైన అలవాట్లు అవలంబిస్తే ఈ వ్యాధులనుండి దూరంగా ఉండవచ్చు అన్నారు,కాబట్టి ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆహారము చాలా ముఖ్యమైనదని నేటి కాలంలో తినే అలవాటు ఆరోగ్యానికి హానికరమయ్యాయి అని అందులో ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ పదార్థాలు అధిక మాంసము చెక్కర చల్లని పానీయాలు తీసుకోవటం వలన అసంక్రమణ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత అలవాట్లు వ్యాయామం ధ్యానము మరియు యోగా ఆరోగ్య కార్యక్రమంలో 18 సంవత్సరాల పైబడిన వయసు వారందరికీ కూడా ఆరోగ్య పరీక్షలు చేపించుకొని షుగరు బీపీ క్యాన్సరు మొదలగు అసంక్రమణ వ్యాధుల నివారణకు తోడ్పడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవి సిబ్బందిని విచారించిన డీఎస్పీ

**– ఇటీవల విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన విషయంలో విచారణ చేపట్టిన వివేకానంద**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** గత మూడు నెలలు క్రితం పొందూరు మండలం లోలుగు కేజీబీవి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థిని బిల్డింగ్ మీద నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పై విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇచ్చిన వాగ్మూలం ప్రకారం డీఎస్పీ వివేకానంద నంద శుక్రవారం నాడు విచారణ చేపట్టారు. ప్రిన్సిపాల్ , సమగ్ర శిక్ష ఏ.పి.సి తనను వేధింపులకు గురి చేస్తున్నారని ,అందుకే కళాశాల భవనం నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డా అని విద్యార్థిని పిర్యాదు లో పేర్కొంది. ఈ మేరకు డీఎస్పీ వివేకానంద ప్రిన్సిపాల్ , ఏ.పి. సి లను , కళాశాల సిబ్బందిని , విద్యార్థులను విచారించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సిబ్బంది పనితీరు గురించి , వేధింపులకు ఏమైనా గురి చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఎటువంటి వేధింపులకు ,ఇబ్బందులకు గురి చేసిన పోలీసులను సంప్రదించాలని , ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దు అని వివేకానంద సూచించారు. ఈయనతో పాటు స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ఉన్నారు.

## మినర్వ ప్రాంగణంలో చిల్డ్రన్స్ డే కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు గోదాదేవి దుర్గామాత విష్ణుమూర్తి వెంకటేశ్వర స్వామి నరేంద్ర మోడీ వంటి వివిధ వేషధారణలో ఎంతో ఆనందంగా పాల్గొనడం జరిగింది. ఎంతో ఆహ్లాదకరంగా జరిగిన విచిత్ర వేషధారణ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇందులో మొదటి ప్రైజు భరతమాత గా సితార, రెండవ బహుమతి గోదాదేవిగా దీపిక, కైవసం చేసుకున్నారు. తర్వాత ముందుగా నిర్వహించిన ఆటల పోటీలకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జోషి గారు మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే గొప్పదనాన్ని గురించి వివరించడం జరిగింది. ప్రిన్సిపాల్ మహేశ్వరి గారు మాట్లాడుతూ నెహ్రూ గారి నెహ్రూ గారి గొప్పతనాన్ని ఆయన దేశానికి చేసిన సేవలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ హరిబాబు, స్కూల్ వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ కుమార్, నాగేశ్వరరావు, గఫూర్, రాజీవ్ , రవి, శాలిని ,విజయ లక్ష్మీ , తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## స్వామిత్వ సర్వే గ్రామ సభలు




**దువ్వూరు, నవంబర్ 14 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండల పరిధిలోని మనేరాంపల్లె, ఎల్లాలు కొట్టాలు గ్రామాలలో మంగళవారం ఎంపీడీఓ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వామిత్వ గ్రామసభ జరిగింది.స్వామిత్వ సర్వే ప్రయోజనాలను, గురించి ప్రజలకు వివరించారు.ప్రజల అభ్యంతరాలను స్వీకరించి, 21 రోజుల్లో పరిష్కరించి, అర్హులైన వారికి ప్రాపర్టీ కార్డులు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ రామాంజనేయులు, డిఎల్ పిఓ నూర్జహాన్,ఈఓపిఆర్డీ హరికృష్ణ మరియు సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి.........



**గుడిబండ,( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 14** గుడిబండ మండల పరిధిలోని జమ్మలబండ గ్రామంలో ఇటీవల జరిగిన శుభకార్యానికి రాజకీయ ఉత్సాహం చేకూరింది. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడి ఇంట్లో జరిగిన ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పేస్వామి గౌరవ అతిథిగా హాజరై, కొత్తగా వివాహ బంధంలోకి అడుగుపెట్టిన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ, కుటుంబ విలువలు, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి శుభకార్యాలు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీ నాయకుల మధ్య సాన్నిహిత్యం, మానవీయ సంబంధాలు బలపడే సందర్భాలివి అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి డి. శ్రీనాథ్ మూర్తి, బూతుపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు జయరామప్ప, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, మంజునాథ్, రమేష్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు. నాయకుల సమక్షంలో శుభకార్యానికి మరింత వైభవం చేకూరింది. గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ శుభకార్యాన్ని పురస్కరించుకుని గ్రామంలో సానుకూల వాతావరణం నెలకొంది. రాజకీయ నాయకులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజలతో సంబంధాలు మరింత బలపడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్రత్తిపాడు అఖిల్ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు




**కాకినాడ జిల్లా నంబర్ 14( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన ప్రత్తిపాడు అఖిల్ స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ఆటల పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ వంశీ రామ్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు.నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమంలో అఖిల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత స్కూల్ ఇంచార్జి ఆర్ నాగశ్రీ, కాలేజీ ప్రిన్సిపాల్ పిడుగు హరికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సేవలు

**కడప ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి**

**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమానయాన సర్వీసులు చేరువ కానున్నాయని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నూతన టర్మినల్ బిల్డింగ్ కు నూతన రహదారుల ఏర్పాటు, అధునాతన స్నాక్ బార్ ఫుడ్ ఫెసిలిటీ, ఎయిర్ పోర్ట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు, మెరుగైన కార్గో సర్వీసులు, వాణిజ్య పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్.టీ.ఓ.) ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెన్స్, రిపేర్,ఓవరాల్ (ఎం.ఆర్.ఓ.) తదితర అంశాలపై ఎయిరోడ్రమ్ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. కడప విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా గతంలో చేసిన ప్రతిపాదనల ఆమోదం మేరకు.. ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు, న్యూ టెర్మినల్ బిల్డింగ్ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఈ విషయం జిల్లా ప్రజలకు శుభపరిణామం అన్నారు. అంతే కాకుండా ప్రయాణీకుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించేలా.. ఎయిర్ పోర్టులో ఒక ప్యాసింజర్స్ సలహాల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎయిర్ పోర్టు ఎంట్రన్స్ వద్ద బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కమిటీ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా ఎయిర్ పోర్టు ప్రధాన ద్వారం నుండి టెర్మినల్ భవనం వరకు ప్రయాణీకులను చేర్చేందుకు ఎంపీ నిధుల ద్వారా ఆరు సీట్ల బ్యాటరీ కార్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ వెళ్ళలాంటే ఎప్పుడూ టికెట్స్ ఫుల్ అవుతున్న సందర్భాలు ఉన్నాయని, ఆ పరిస్థితిని అధిగమించేందుకు అదనంగా ఇంకో విమాన సర్వీసును కూడా అందించేందుకు ఇండిగో ఎయిర్ లైన్స్, కేంద్ర ప్రభుత్వాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారిని కూడా కోరుతామన్నారు. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా.. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్‌బి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుం దన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ



నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఎయిర్ పోర్టు పరిధిలో అన్ని రకాల భద్రతా చర్యలతో పాటు.. ఎయిర్ పోర్టు ఎదురుగా.. నేషనల్ హైవే మీద వాహనాల వేగాన్ని అరికట్టే చర్యలను కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ దామోదర్, సభ్యులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహణ

**– : అన్ని ఏర్పాట్లు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అనంతపురం, నవంబర్ 14 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** – ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ను షెడ్యూల్ కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఈనెల 19వ తేదీన నగరంలోని కలెక్టరేట్ నుంచి పీఎస్కే మ్యూజియం వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించాలని, ఈనెల 20వ తేదీన పిఎస్కే మ్యూజియంలో కాయిన్స్ అండ్ స్టాంప్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలన్నారు. 21వ తేదీన పద్య పటన పోటీలు, 22వ తేదీన వ్యాసరచనతో పోస్టర్ తయారీ, 23వ తేదీన మినియేచర్ ఆర్ట్ క్రాఫ్ట్, 24వ తేదీన జిల్లా సంప్రదాయ వంటకాలను అనంతపురం పిఎస్కే మ్యూజియంలో, 25వ తేదీన కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల నిర్వహణ కోసం సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేసి వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ ను విజయవంతం చేయాలని ఆదేశించారు. గైడ్స్ ఏర్పాటు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎటర్నల్ అనంత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. – ఈ సమావేశంలో



ఆర్కియాలజీ ఏడి స్వామి నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఈఈ షాకీర్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ పద్మనాభరెడ్డి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఇంటాక్ మెంబర్లు జూటూరు షరీఫ్ రియాజుద్దీన్, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, డిస్కవరి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న హృదయాల చిరునవ్వుల్లో భారత భవిష్యత్తు

**– బీరం విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్ రెడ్డి**

**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల నందు గురువారం నాడు బాలల దినోత్సవ వేడుకను ఘనంగా, ఆనందంగా నిర్వహించారు. ఈ రోజు భారత వేడుకనుదేశపు మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం. ఆయనకు పిల్లలపై ఉన్న అపారమైన ప్రేమను గుర్తుచేసుకుంటూ, ప్రతి సంవత్సరం ఈ రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్. సుబ్బారెడ్డి ,గ్రూప్ -1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి ,చైర్‌పర్సన్ శ్రీమతి సరస్వతమ్మ మరియు డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ హాజరయ్యారు.కార్యక్రమం ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. అనంతరం పండిట్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు గౌరవ నివాళి అర్పించారు.తదుపరి ప్రిన్సిపల్ శ్వేతా బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రసంగించి, పిల్లలు దేశ భవిష్యత్తు అని, వారు క్రమశిక్షణ, నిజాయితీ, కృషి వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ సుబ్బారెడ్డి చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ, మా పాఠశాల ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉంటుంది. పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, సృజనాత్మకత, క్రీడా నైపుణ్యాలు, మానవతా విలువలను నేర్చుకోవాలి, అన్నారు.డైరెక్టర్ స్వాతిశ్రీకాంత్ పిల్లలకు అభినందనలు తెలియజేసి, మీ ప్రతి చిరునవ్వు ఈ పాఠశాలకు ప్రేరణ. సమర్థ విద్యార్థి అంటే సుసంపన్న భారతానికి పునాది. ప్రతి విద్యార్థి తన ప్రతిభను తెలుసుకుని, దానిని కృషితో నెరవేర్చాలి. విద్యతో పాటు క్రీడలు, సృజనాత్మకత కూడా సమానంగా పెంపొందాలి" దేశ భవిష్యత్తుకు ఆశా కిరణంగా మారాలని ఆకాంక్షించారు.తరువాత గ్రూప్ వన్ అధికారి అయినటువంటి బీరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇతరుల జీవితాలలో వెలుగులు నింపాలని ఇతరులకి స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఎటువంటి రంగంలోనైనా రాణించగలిగే నైపుణ్యాలని సంపాదించాలని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించి వారిని ఆనందపరిచారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా క్రీడల్లో, ఆటల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేయడం ద్వారా వారిని ప్రోత్సహించారు.పిల్లల ముఖాల్లో ఆనందపు చిరునవ్వులు మెరిసి, పాఠశాల అంతటా ఉత్సాహ వాతావరణం నెలకొంది. చివరగా మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ముగించారు.ఈ రోజు విద్యార్థులందరికీ నవ్వులు, ఉత్సాహం, ఆనందంతో నిండిన ఒక స్మరణీయమైన రోజు అయ్యింది.




## రాచమల్లు ఆధ్వర్యంలో 9వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్షలు



**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్సిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గూత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చౌడూరు మహబూబ్ భాష, అలాగే 3 వ వార్డు నాయకుల ఆధ్వర్యంలో వారితో పాటు ప్రసాద్ రెడ్డి, ఉమామహేశ్వరెడ్డి, ఎకాంజీ, కిషోర్, ప్రేమ, శివ, తదితరులు 9వ రోజు మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షికు సంఘీభావంగా వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఇంకా పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తికొండ మండలం పందికోన రిజర్వాయర్ నందు అక్రమంగా చేపలు విక్రయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి**



**ప్రజా జ్యోతి పత్తికొండ** పందికోన రిజర్వాయర్ నందు చేపల టెండర్ ఈ సంవత్సరం జూన్ 30వ తేదీన ముగిసినప్పటికీ అదే పాత టెండరు తోనే చేపలు అక్రమంగా విక్రయించి ప్రభుత్వానికి లక్షల రూపాయల గండి పడేటట్లు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి రంగారెడ్డిడిమాండ్ చేశారు పందికోన రిజర్వాయర్ సాగు తాగునీరు కోసం అనేక ఉద్యమ ఫలితంగా ఏర్పడిందని ఈరోజు చేపల పెంపకం పేరుతో నీటిని కలుషితం చేసి అనేక రోగాల బారిన ప్రజలు పడేటట్టు చేస్తూ సాగునీరు కుడి ఎడమ కాలు ద్వారా రైతులకు అందించాల్సినటువంటి రిజర్వాయర్ అక్రమాలకు నిలయంగా మారిందని దాదాపు నాలుగు నెలల కిందట టెండర్ అయిపోయిన అక్రమంగా చేపల విక్రయాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే అక్రమ చేపల విక్రయ దారులను గుర్తించి ప్రభుత్వానికి నష్టం జరిగిన దానికి రికవర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు గోపాలు సిఐటియు కార్యదర్శి ఎం. రవిచంద్ర డివైఎఫ్ఐ నాయకులు దుగ్గెన్న, సిపిఎం పార్టీ కార్యకర్తలు శీను, రంగయ్య, పాల్గొన్నారు


## మైదుకూరు ఎమ్మెల్యే చొరవతో బోగస్ భూముల గుర్తింపు

**– కడప జిల్లా కలెక్టర్**



**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భూమిలేని నిరుపేదలకు భూమి పట్టాలు అందజేసి న్యాయం చేయాలి అనే సంకల్పంతో చేపట్టిన బి.మఠం మండలం నందలి బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు ప్రక్రియా వేగవంతం చెయ్యాలి. బి.మఠం మండలానికి ఏర్పాటు చేసిన 20 మంది విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో కూడిన ప్రత్యేక టీమ్ సభ్యులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పలు సూచనలు అందించారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ రికార్డులను గోల్డెన్ రికార్డులుగా తీర్చిదిద్దే చర్యలను ముమ్మరం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న భూ సమస్యలపై రెవెన్యూ రికార్డుల స్వచ్ఛీకరణతో గోల్డెన్ రికార్డుల సాధన కోసం సంబంధిత రెవెన్యూ అధికారులతో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరితో పాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, తదితరులు హాజరయ్యారు.

## ఈ నెల 17 నుండి 30 వ తేదీ వరకు జరిగే అనుమానిత లెప్రసి కేసులను గుర్తించే కార్యక్రమం.



**కలిగిరి (ప్రజా జ్యోతి):నవంబర్ 14** కలిగిరి పిహెచ్ సి వైద్యాధికారిణి బిజ్జం గీతా రెడ్డి గారి అధ్యక్షతన ఈ నెల 17 నుండి 30 వ తేదీ వరకు జరిగే అనుమానిత లెప్రసి కేసులను గుర్తించే కార్యక్రమం గురించి పి హెచ్ సి సిబ్బంది కి ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అనుమానిత లెప్రసి కేసులను పి హెచ్ సి కి రిఫర్ చేయాలని సూచించారు.0-5 సంవత్సరాల పిల్లలో వచ్చే న్యుమోనియా కి సంబంధించిన లక్షణములు గురించి కూడా అవగాహన కల్పించడం ,జరిగింది నవంబర్ 14 డయాబెటిస్ దినోత్సవం కనుక ప్రజలు కు డయాబెటీస్ వ్యాధి నీ గురించి అవగాహన కలిగించాలని సిబ్బంది కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సాయి లక్ష్మి, హెచ్ ఎన్ మేరీ, పి హెచ్ సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గుర్తించని ఆస్తులకు పట్టాలిచ్చి.. ..గుర్తించడం శుభ పరిణామం...






**టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు!**

**జి.కొండూరు:( నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు)**జి.కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామంలో... శుక్రవారం గ్రామ ప్రజల వ్యక్తిగత ఆస్తుల గుర్తింపు లపై ప్రత్యేక గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభకి జి.కొండూరు మండల ఎంపీడీవో బి.వి రామకృష్ణ నాయక్,జి.కొండూరు తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు,డిప్యూటీ తహశీల్దార్,జి. కొండూరు మండలం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, తదితరులు హాజరు కాగా, ఈ సందర్భంగా తహశీల్దార్,ఎంపీడీవో అధికారులు మాట్లాడుతూ... గ్రామంలో ఇప్పటివరకు గుర్తింపు లేని అధికారకంగా పరిగణలో లేని ఆస్తులను... గుర్తించి సంబంధిత ఆస్తులకు పట్టాలు ఇవ్వటం జరుగుతుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... ఈ ప్రత్యేక గ్రామసభ ద్వారా గ్రామాల్లో ఆస్తులను గుర్తించి...ఆ ఆస్తులకు పట్టాలు ఇవ్వడం,అలాగే అధికారకంగా సరైన ధ్రువీకరణ పట్టాలను అందజేయడం శుభపరిణామం అన్నారు. ప్రతి గ్రామస్తులు తమ ఆస్తిని,అలాగే ఆస్తి యొక్క మ్యాప్ ను పరిశీలించుకోవాలన్నారు. అలాగే తమ ఆస్తులకు విలువ పెరిగే విధంగా...యజమాని సంతకము ద్వారా ధ్రువీకరణ పొందాలన్నారు. అలాగే ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో గ్రామస్తులు సంబంధిత అధికారుల వద్ద పేరు నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి ఆస్తి గుర్తింపు,ప్రతి కుటుంబానికి ఎంతో గౌరవ పదం అవుతుందన్నారు. ఇప్పటికే 203 ఇళ్లకు పట్టాలు ఇచ్చేటందుకు అధికారులు సిద్ధపడటం అభినందనీయమని వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంకా ఇవ్వవలసిన ఆస్తులకు పంచాయితీ, రెవిన్యూ అధికారులు ఆస్తులను గుర్తించి సరైన ధ్రువీకరణ పట్టాలను అందచేయా లని వెంకటేశ్వరరావు కోరారు.ఈ గ్రామ సభలో పలువురు గ్రామస్తులు వారి ఆస్తుల వివరాలు గురించి గ్రామసభలో పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

**బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు!**

**జి.కొండూరు:( నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రము లోని శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా..రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని,మరియు జి.కొండూరు సొసైటీ చైర్ పర్సన్ పజ్జూరు శ్రీనివాసరావు హాజరవ్వగా.. ఈ సందర్భంగానే పాఠశాల యాజమాన్యం వాళ్ళకి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ....నేటి బాలలే రేపటి పౌరులు అని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండేందుకు విద్యార్థులు కష్టపడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగానే సొసైటీ చైర్ పర్సన్ పజ్జూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ...నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని అన్నారు. ఆయన కుటుంబం అంతా ప్రజల కోసం, దేశం కోసం త్యాగం చేశారని అన్నారు.. వారిని ఆదర్శంగా తీసుకొని పిల్లలు అందరూ ఉన్నత చదువులు చదివి దేశానికి సేవలు అందించాలని కోరారు.ఈ సందర్భంగానే శ్రీ శ్రీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ కొల్లు కిరణ్ మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదువుకొని తల్లిదండ్రులకు...చదువుకున్న పాఠశాలకు,గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# యువత పారిశ్రామికవేత్తలుగా మారాలి

**గుంతకల్లు నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** డిగ్రీ విద్యార్థులు సరికొత్త ఆలోచనలకు పదును పెట్టడం ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయ ని,తద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు దోహదపడతాయని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ శంకరా నందగిరి స్వామి డిగ్రీ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) మరియు కేంద్ర సూక్ష్మ , చిన్న ,మరియు మధ్య తరహ సంస్థల శాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో " ఎంటర్ ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్" అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులు పారిశ్రామికవేత్త లుగా ఎదిగే అవకాశాలపై డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల వైఖరిలో మార్పు రావాలని ఉద్యోగ అన్వేషణకు బదులు నూతన ఆలోచనలతో ఉద్యో గాలను సృష్టించగలిగే సామ ర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. విద్యార్థులు వారిలోని విభిన్న ఆలోచనలకు పదును పెడితేనే వ్యాపారవేత్తలుగా మారగలర ని, సృజనాత్మకతకు ఇన్నోవేష న్ తోడైతే అవకాశాలు గొప్పగా ఉంటాయని,విద్యార్థులు చైతన్యవంతమైన ఆలోచన లతో వ్యాపారవేత్తలు అవుతా రన్నారు. విద్యార్థులు నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టాల ని ఆయన కోరారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, విజయవాడ, ప్రధాన శిక్షకులు రాజేశ్వరి మాట్లాడు తూ విద్యార్థులు ఉద్యోగాలే కాకుండా పారిశ్రామికవేత్తలుగా మారేలా ప్రణాళికలు రూపొం దించుకోవాలని కోరారు.యువ తకు ఉపాధి కల్పించడానికి ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మైండ్ సెట్ ను రూపొందించుకోవా లన్నారు. ప్రతి విద్యార్థి గొప్ప పారిశ్రామికవేత్తగా రాణించా లని ,ఒక వ్యక్తి పారిశ్రామిక వేత్తగా ఎదగడానికి ఉన్న మెలకువలను ఆమె వివరిం చారు. పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సహాయ సహకారాలు అందిస్తు న్నాయని, వాటిని విద్యార్థులు అందిపుచ్చుకొని పారిశ్రామికవే త్తలుగా తయారు కావాలని ఆమె కోరారు. విద్యార్థులు ఉద్యోగాలు వెతకడానికి బదులు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎలా ఎదగాలో ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి జిల్లా కోఆర్డి నేటర్ శ్రావణి,కళాశాల కోఆర్డి నేటర్ బాలగంగాధర్ తిలక్, అధ్యాపకులు బసెట్టి క్రిష్టయ్య పాల్గొన్నారు.




# పీఎం ప్రణమ్ అవగాహనపై కేవీకే బనవాసిలో కిసాన్ సంగోష్టి విజయవంతం

**: ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె. రాఘవేంద్ర చౌదరి**

**ఏమ్మిగనూరు నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** ఏమ్మిగనూరు మండలం కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో ఫాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో పీఎం ప్రణమ్ పై కిసాన్ సంగోష్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మొత్తం 62 మంది రైతులు హాజరై రసాయన ఎరువుల సమతుల్య వినియోగం, సేంద్రియనానో ఎరువుల ప్రాధాన్యం, సహజ వ్యవసాయ పద్ధతులపై నిపుణుల నుండి ప్రత్యక్ష సూచనలు పొందారు. సీజనల్ పశువుల వ్యాధుల నివారణ, మిరప మరియు మొక్కజొన్న పంటల్లో సమగ్ర కీటక నియంత్రణ విధానాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు పొందగల లైసెన్సులు, వాటి అమలు సంస్థల పాత్ర వంటి అంశాలపై రైతులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. సంస్థ తరఫున రైతులకు జ్యూట్ బ్యాగుల పంపిణీ కూడా చేపట్టారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, పీఎం ప్రణమ్ యోజన ముఖ్య లక్ష్యం రసాయన ఎరువులపై అధిక ఆధారాన్ని తగ్గించి, పర్యావరణ హితమైన సమతుల్య ఎరువుల వినియోగాన్ని పెంపొందించడం. సేంద్రీయ పద్ధతులు, నానో యూరియా, నేచురల్ ఫార్మింగ్ వంటి శాస్త్రీయ పద్ధతులు రైతు ఆదాయాన్ని పెంచడమే కాకుండా నేల ఆరోగ్యాన్ని దృఢంగా కాపాడుతాయి. కేవీకే ఎల్లప్పుడూ రైతులకు శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేస్తూ గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది అని తెలిపారు. షేక్ మొ. ఖాద్రి మాట్లాడుతూ , రైతులు మట్టి పరీక్ష ఆధారంగా సమతుల్య ఎరువులు, ముఖ్యంగా నానో ఎరువులను వాడితే నేల సారశక్తి, ఉత్పాదకత పెరుగుతాయని అన్నారు. శ్రీ శివశంకర్ మాట్లాడుతూ లు రైతుల బలం అని, నానో ఎరువులు ఖర్చులు తగ్గించి లాభాలు పెంచుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. కె. రాఘవేంద్ర చౌదరి, షేక్ మొ. ఖాద్రి, ఎమ్మిగానూరు), శివశంకర్ ఎమ్మిగానూరు), అమర్నాథ్ తో పాటు కేవీకే శాస్త్రవేత్తలు డా. వై. మౌనిక, డా. ఎంవీ. నిరంజన్ రెడ్డి, డా. టీ. శ్రీచందనా మరియు యువ నిపుణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.శుక్రవారం పట్టణంలోని శ్రీచక్ర అపార్ట్మెంట్ నందు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారు ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం మన గుంతకల్లు పట్టణం లో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగిందని,ఏవైనా సమస్యలు ఉంటే తమకు అర్జీ రూపంలో తెలపాలని ఇక్కడే పరిస్కారం అయ్యే సమస్య ఉంటే ఇక్కడే లేదంటే దీర్ఘ కాలిక సమస్యలు ఉంటే మీ అర్జీలను కేంద్ర కార్యాలయంకు పంపడం జరుగుతుంది అని ఆయా శాఖ అధికారులు మీకు కాల్ చేస్తారని ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం తెలిపారు. ఈరోజు ప్రజా దర్బార్ కు అర్జీదారులు తమ సమస్యల ను ఎమ్మెల్యే కి తెలపగ ఆయన త్వరలోనే మీ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు మండలం టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, మరియు గుంతకల్లు పట్టణ అర్జీదారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధీమంత్ సాయి జన్మదినోత్సవ వేడుకలు




**జి.కొండూరు:( నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు)** :మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తనయుడు వసంత ధీమంత్ సాయి జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో శాసనసభ్యుని వారి కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారుల మధ్యలో కేకులు కట్ చేశారు. ఆయన నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవాన్ని కూడా పురస్కరించుకుని విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, వారికి అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు చదువులోనే ఉంది

౦ విద్యార్థులకు స్ఫూర్తి నింపిన ముప్పిడి నాగేశ్వరరెడ్డి




**రెడ్డిగూడెం:( నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** “పిల్లలందరూ చదవాలి ౦ చదువే భవిష్యత్‌కి బలమైన ఆయుధం” అనే అంకిత భావంతో ఎమ్మెన్నార్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు.బాలల దినోత్సవ సందర్భంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, చదువులో ప్రతిభ కనబరుస్తున్న ఒక విద్యార్థినికి ఉత్తమ పుస్తకాన్ని అందజేస్తూ...“చదువే నీ శక్తి, నీ ఆయుధం జ్ఞానమే నిన్ను విజయం వైపు తీసుకెళుతుందన్నారు.“విద్య అనేది జీవితాన్ని మార్చగల అస్త్రం. ప్రతి విద్యార్థి తనలో ఉన్న ప్రతిభను గుర్తించి, దానిని అభివృద్ధి చేసుకోవాలి. ఎమ్మెన్నార్ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు మెంటర్‌షిప్, గైడెన్స్, మోటివేషన్‌తో పాటు అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తాం. పిల్లల కలలు సాకారం కావడమే మా లక్ష్యం.”నాగేశ్వరరెడ్డి ప్రోత్సాహకరమైన మాటలు విద్యార్థుల్లో నమ్మకం, ధైర్యం నింపగా, కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆయన సేవాభావాన్ని అభినందించారు. సామాజిక సేవతో పాటు గ్రామీణ విద్యా అభివృద్ధికి కృషి చేస్తూ యువతలో చదువు పట్ల ఆసక్తి, విలువలను నాటే విద్యా మార్గదర్శి గా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన పిల్లలకు, విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.

## 72వ సహకార వారోత్సవాలు ఘనంగా ప్రారంభం

**ఎమ్మిగనూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి):**ఏమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌లో 72వ సహకార వారోత్సవాలు ఆరంభ వేడుకలు విశిష్టంగా, వైభవంగా జరిగాయి.చైర్మన్ శ్రీ ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి నాయకత్వంలో బ్యాంక్ మహోన్నత వ్యవస్థాపకులు, పద్మశ్రీ మాచాని సోమప్ప గారి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించి, వారి సహకార సేవలను స్మరించుకున్నారు.తరువాత సహకార వారోత్సవాల జెండా ఆవిష్కరణ చేస్తూ,సహకారం అంటే అభివృద్ధి, ప్రజల శక్తి అని చైర్మన్ పేర్కొన్నారు. సహకార ఉద్యమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ధృడమైన ఆధారం అని ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా చెప్పారు.డైరెక్టర్లు, సీఈఓ, బ్యాంకు సిబ్బంది కలిసి ఎమ్మిగనూరు ప్రజల్లో సహకార భావనను మరింత విస్తరించేందుకు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు.ఈ కార్యక్రమం మొత్తం ఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సంకల్పబలాన్ని, ప్రజా సేవ పట్ల నిబద్ధతను ప్రతిబింబించిందిని తెలిపారు.



# ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం





- : గ్రంథాలయాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి
- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, నవంబర్ 14 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** - ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శు క్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేసి వారోత్సవాలను జెసి ప్రారంభించారు. - ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో గ్రంథాలయాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి రమ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు ఊయోగపడే పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని, వాటిని ఉపయోగించుకొని ప్రజలు విద్యావంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా డిప్యూటీ డిఈఓ మల్లారెడ్డి, డిప్యూటీ లైబ్రరియన్ పి.కమ్మన్న, సహ గ్రంథాలయాధికారి డి.గోవిందు, కెఎస్ఆర్ గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, ప్రముఖ కవి కళాభూషణ్ డా.రామలింగయ్య, ఆశారాణి సోషల్ వర్కర్, రిటైర్డ్ టీచర్ రాష్ట్ర అవార్డు గ్రహీత పుట్లూరు శ్రీరాములు, రిటైర్డ్ డీఎస్పీ ఎక్సయిస్ జె.హరి, మహేష్, సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జిఎమ్.బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ మొదలగు వారు

# నందవరం మండలంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి




**నందవరం నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన విద్యకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు , ఉన్నత శిఖరాలను, అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని నందవరం స్పెషల్ స్కూల్ పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎం.డి. శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో భారతదేశ మొదటి ప్రధాని జవహర లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి విద్యార్థిని, విద్యార్థులచే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన నందవరం ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ప్రధానోపాధ్యాయులు ఎం.డి. శ్రీనివాసులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణంరాజు, తెలుగు మెయిన్ స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కేజీబీవీ ప్రిన్సిపల్ ఆర్ శైలజ, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సలీమున్నీసా, ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలింగమ్మ లు మాట్లాడుతూ భారతదేశానికి మొదటి ప్రధాని అయిన జవహర్లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని, ఆనాడు జపాన్ దేశానికి చెందిన కొంతమంది విద్యార్థులు మా దేశంలో ఏనుగులు లేవు ఒక ఏనుగును మా దేశానికి పంపించండి అని నెహ్రూ కు ఉత్తరం రాయగా ఆ చిన్న పిల్లల కోరిక మేరకు ఆ వెంటనే జపాన్ దేశానికి ఏనుగును పంపించి పిల్లల పట్ల ఆయనకు ఉన్న అనురాగము, ఆప్యాయతలు తెలియజేస్తాయన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో అనేక పోరాటాలు చేసి జైలుకు కూడా వెళ్లాడు. అంతేకాకుండా ఆయన భారతదేశానికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయులు రామకృష్ణంరాజు, ఎండి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సలీమున్నీసా, రామలింగమ్మ, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ శైలజ, నందవరం క్లస్టర్ కాంప్లెక్స్ సిఆర్ఎంటి ఉరుకుందు, ఉపాధ్యాయులు దేవపాల్, నరసన్న, మహబూబ్ బాషా, కాజా బాషా, నాగరాజు, గౌతమి ప్రియదర్శిని, పద్మావతి, విద్యావతి, బసవరాజు, ఎల్లప్ప, నరసన్న, ఉమాదేవి విజయలక్ష్మి, శేఖరప్ప, హుసేని, చంద్రశేఖర్, ఈరన్న, రామకృష్ణ , నాగవేణి, సరస్వతి, ప్రభావతి, పద్మావతి, రంగమ్మ, మంజుల, నీలవేణి,శిరోమణి, సూరజ్, ఉమాపతి విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్లలో ప్రజా దర్బార్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గట్టి చర్యలు



**బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, సీపీఏపీ (పీ-4) కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుండి నేరుగా పిర్యాదులు, వినతులు స్వీకరించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు.ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, హౌసింగ్, పెన్షన్లు, ఉద్యోగాలు,విద్యుత్ బిల్లులు, పట్టా సమస్యలు, ఆరోగ్య కార్డ్ తదితర అంశాలతో తమ విన్నపాలు, సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పిర్యాదులను ఒక్కొక్కటిగా శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే పిలిచి సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అంశాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా, మున్సిపాలిటీ పరిధిలోని కాలువలు, డ్రైనేజీ బ్లాకులు, లైటింగ్ సమస్యలు, నీటి సరఫరా అంతరాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ప్రతి సమస్యకూ పరిష్కారం ఉండాలి. ప్రజలు వెళ్లడానికి కార్యాలయాలు కాదు, సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వమే ముందుకు రావాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందాలని విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా రోజువారీ పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, పలు శాఖల అధికారులు, సీపీఏపీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోఘనంగా బాలల దినోత్సవం



**రుద్రవరం నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** మండల కేంద్రం రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శు క్రవారం ఘనంగా పండిట్ జవహర్ లాల్ పుట్టినరోజు వేడుకలుబాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి హెడ్మాస్టర్ ప్రసాద్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం హెడ్మాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ జీవిత చరిత్ర గురించి విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యసించి నేటి బాలల దినోత్సవం వేడుకను గురించి చిన్నారులకు అర్థమయ్యేలా వివరించడమైనది. నెహ్రూ మహాత్మా గాంధీజీ పిలుపు మేరకు స్వాతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశానికి స్వాతంత్రం తేవడానికి తన వంతు కృషి చేశారని, అందువలన అప్పటి భారత ప్రభుత్వం నెహ్రూ ని తొలి ప్రధానమంత్రిగా నియమించి దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాగే నెహ్రూ కి చిన్నపిల్లల అన్న గులాబీ పువ్వులు అన్న చాలా ఇష్టం ఎక్కువగా చిన్న పిల్లల యొక్క ఆలోచనలను వారితో సరదాగా గడపడం వారితో ముచ్చటించడము చాలా ఇష్టం కనుక అతని యొక్క పుట్టినరోజును దేశమంతా కూడా బాలల దినోత్సవం గా జరుపుకోవడం ముఖ్య విశేషం. కనుక నేడు చైతన్య పాఠశాల విద్యార్థులచే అనేక కార్యక్రమాలు నిర్వహించడమైనది. అందులో వ్యాసరచన పోటీలు, ఉపన్యాసాలు, పాటలు పాడించడం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నేటి బాలల దినోత్సవం విద్యార్థులు అంతా కూడా సంతోషకరంగా ఆనందించే విధంగా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు హుసేని, సరళ, కైరునిసా బేగం, శశి భాయ్, సుజాత, మహాలక్ష్మి, భాగ్యశ్రీ, విజయలక్ష్మి, బిందు, శ్రావణి, భువనేశ్వరి, మహాలక్ష్మి, హాలి మాబి, శ్రీవాణి, నారాయణమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వే ను పరిశీలించిన ఎంపీడీఓ పుల్లయ్య



**నందవరం నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** మండలం పరిధిలో నది కైరవాడి గ్రామం లో స్వామిత్వ సర్వే ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పుల్లయ్య పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, ఇంటి కొలతలకు సంబంధించిన (9నోటీసులను గ్రామస్తులకు అందించారు. దీనితోపాటు పెద్దకొత్తిలి గ్రామం లో త్రాగునీటి పైపులైన్ మరియు చిన్న కొత్తిల్లు నందు సీసీ డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు.అలాగే నాగులదిన్నెసచివాలయమును సందర్శించి సచివాలయ ఉద్యోగులకు పథకాల అమలు గురించి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## బాపట్ల జిల్లాకు 4 ఆటిజం సెంటర్లు భవిత కేంద్రాల్లో సదుపాయాల విస్తరణ





**బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సమగ్ర శిక్ష అభియాన్‌లో భాగంగా బాపట్ల జిల్లాకు నాలుగు ఆటిజం సెంటర్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ వెల్లడించారు. మంగళగిరి మండలం చినికాకని గ్రామంలోని భవిత ఆటిజం సెంటర్‌ను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు అధిక ఖర్చులకు లోనుకాకుండా ప్రభుత్వ సెంటర్ల ద్వారా నాణ్యమైన ఫిజియోథెరపీ, ప్రత్యేక శిక్షణ పొందుతున్నారని అన్నారు. జిల్లాలో 25 భవిత కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.ప్రపంచ బ్యాంక్ ప్రాజెక్టు కింద నిధులు అందుతున్నాయని, వచ్చే సంవత్సరం మరింత బడ్జెట్ కేటాయింపులు ఉండనున్నాయని పేర్కొన్నారు. పీఎంఎస్ఆర్ఈ నమూనాతో ఆటిజం కేంద్రాలను త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అనంతరం స్కూళ్లో జరిగిన కో కో క్రీడలను ప్రారంభించారు.

## వేడంగి ప్రాధమిక పాఠశాలలో బాలల దినోత్సవం.

విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 14.**పోడూరు మండలం వేడంగి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని జాతీయ నాయకుల విగ్రహాలకు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక దాత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు భూపతిరాజు వెంకట నరసింహరాజు విద్యార్థులకు బహుకరించిన బిస్కెట్ ప్యాకెట్స్ ను పాఠశాల ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన స్వీట్, హాట్ ప్యాకెట్స్ ను ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు దాత చెల్లబోయిన వెంకటరత్నం తయారుచేయించిన గుర్తింపు కార్డ్ లను దాత వెంకటరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. పెద్దిరాజు విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్బంగా దాతలకు పెద్దిరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థులు బహుమతి పంపిణీ



**విడవలూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** చదువుకొని పాఠశాలని మర్చిపోయా ఈ రోజుల్లో గుర్తుపెట్టుకుని ఎన్నో సంవత్సరాల నుంచి ఎలా చేయడం చాలా సంతోషమని మండలంలోని చౌకచర్ల గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు సమాధి శ్రీనివాసులు, పోలిరెడ్డి అశోక్, జలదంకి శ్రీనివాసులు, కందుకూరు చంద్రశేఖర్, మల్లీ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాటకం రమేష్, నాటకం సుధాకర్, వాసిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని విద్యార్థులకు అట్టలు, పెన్ను, పెన్సిల్, విద్యార్థులకు అవసరమైన వస్తువులు ఇవ్వటం జరిగింది. అలాగే ఇక్కడ చదివిన విద్యార్థులు అప్పటి రోజులు గుర్తు తెచ్చుకొని ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చౌకచర్ల పాఠశాలలో చదివిన మేము ఇప్పుడు గొప్ప స్థాయిలో ఉన్నామని మేమందరం ఉద్యోగాలు చేస్తున్నామని. మీరు అలాగే బాగా చదివి మంచి భవిష్యత్తులో ఉద్యోగాలు తెచ్చుకోవాలని అన్నారు. ఇక్కడికి రావడం బాలల దినోత్సవం జరుపుకోవడం మాకు ఎంతో ఆనందమని గత జ్ఞాపకాలు గుర్తుకు రావటం పిల్లలకు తెలియజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్స్ కు గుదిబండలా మారిన టెట్ :

ఎస్ టి యు కడప జిల్లా శాఖ

**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** టెట్ నుండి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ ప్రొద్దుటూరు శాసన సభ్యులు గౌరవనీయులు నంద్యాల వరదరాజుల రెడ్డిని ఎస్ టి యు కడప జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య, రీజినల్ కన్వీనర్ సలీం అలాగే ప్రొద్దుటూరు ప్రాంతీయ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి మెమొరాండం సమర్పించడం జరిగినది. టెట్ అనేది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గుదిబండలా మారిందని వారు తెలిపారు. సీనియర్ ఉపాద్యాయులు డీఎస్సీ ద్వారా ఎంట్రెన్స్ పాసై, కలెక్టర్ అధ్యక్షతన ఇతర సభ్యులతో కూడిన కమిటీ యొక్క ఇంటర్వ్యూ నందు పాసైన మమ్ములను టెట్ రాయమనడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. 50 సంవత్సరాల వయస్సు నిండిన ఉపాధ్యాయులను వారు బోధించే సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టుల సిలబస్ తో కూడిన టెట్ పరీక్ష రాయమనడం తలపోటుగా మారిందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఏఐఎస్టిఎఫ్, ఏఐ ఎఫ్ పి టి వొ లాంటి ఉపాధ్యాయ ఐక్య సంఘాలు ఇన్ సర్వీస్ టీచర్స్ తరపున సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశాయని,అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేసేలా కృషి చేయాలని కోరారు. ఇప్పుడు జరుగుతున్న మొదటి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తలకు మించిన భారంలా తయారైందని , వాటిని విద్యాశాఖ ఉన్నతాధికారులు సమీక్షించి, సబ్జెక్టు బోధించే నిపుణులతో ప్రశ్నా పత్రాలు తయారు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్ లు డి వేణుగోపాల్ రెడ్డి, జిసీఎం రెడ్డి, ఏ కరీమ్, యితర జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జూడో క్లస్టర్‌లో నరేంద్రకు గోల్డ్ మెడల్

: ఎస్పీ ప్రశంస



**బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం శ్రీనగర్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025 పోటీల్లో పెన్‌కాక్ సిలాట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన బాపట్ల జిల్లా కర్లపాలెం కానిస్టేబుల్ వీరంకి నరేంద్రను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ శుక్రవారం అభినందించారు .జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నరేంద్రను ఎస్పీ ప్రశంసిస్తూ, గతంలో కూడా 2018, 2024, 2025ల్లో వరుసగా పతకాలు సాధించడం అతడి ప్రతిభకు నిదర్శనం అని పేర్కొన్నారు. శారీరక దారుఢ్యం, శ్రమ, అంకితభావం వల్ల నరేంద్ర మంచి క్రీడాకారుడిగా ఎదిగాడని అభినందించారు.రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొనేలా మెరుగైన తర్ఫీదు ఇచ్చే దిశగా పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఎస్పీ తెలిపారు. పోలీస్ విభాగంలో క్రీడల ద్వారా ఒత్తిడి తగ్గించి, ఆరోగ్యాన్ని మెరుగుపరచే కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు.

## పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవ వేడుకలు........



**చాగలమర్రి , నవంబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు ఘనంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, వారిని నేడు సంరక్షిస్తే రేపటి దేశం బాగుంటుంది. చిన్నారుల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే దేశ భవిష్యత్తుపై చింత అక్కర్లేదు. అభం శుభం తెలియని బాలలకు బంగారు బాట పరవాలని నెహ్రూ కలలు కన్నారని తెలిపారు. అందుకే నెహ్రూ ఆశయాలను ఆదర్శాలను స్మరించుకుంటూ పిల్లలంతా ఆయన అడుగు జాడల్లో నడవాలని నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఇలా పిల్లలతో చాచా నెహ్రూకు ఉన్న అనుబంధం గురించి ఎన్ని విషయాలైనా చెప్పవచ్చు. పిల్లలకు ఎంతో ఇష్టమైన నెహ్రూ మే 27, 1964 న కన్నుమూశారు. చిన్నారుల పట్ల ఆయనకు ఉన్న ప్రేమానురాగాలను గుర్తు చేసుకోవడానికి ఆయన పుట్టిన రోజైన నవంబర్ 14 న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని వివరించారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో 9,10 వార్డులు

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు



**రాయచోటి నవంబర్ 14 నవంబర్ ప్రజా జ్యోతి** మున్సిపా లిటీ పరిధి లోని 9,10 వారుడ్లలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు,ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర,పట్టణ కార్యదర్శి చుక్కా జగన్ బాబు లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు రాయచోటి మున్సిపాలిటీ ఉందన్నారు. స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినప్పటికీ,అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కనపడ లేదన్నారు. ఇందుకు నిదర్శనం 9,10 వార్డులలో ఎక్కడ చూసినా డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు, త్రాగునీరు,వీధి దీపాలు అంగన్వాడి కేంద్రం తదితర కనీస సౌకర్యాలకు ఆమడ దూరంలో ఉందన్నారు. గత ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మూడు వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పారే తప్ప ఆచరణలో ఎక్కడ అభివృద్ధి కనపడలేదన్నారు. కూటమి ప్రభుత్వం కూడా రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రణాళికల రూపొందించక పోవడం బాధాకరం అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వరదల్లో ప్రజలు చనిపోతే,రాయచోటి మున్సిపాలిటీలో మాత్రం మురికి కాలువలలో పడి ప్రజలు ప్రాణాలు పోవడం చూస్తే పాలకుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు మున్సిపల్ పాలకవర్గం,ప్రజా ప్రతినిధులు,జిల్లా కలెక్టర్ లు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## ఘనంగా బాలల దినోత్సవం.




**రుద్రవరం నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** లింగం వెంకట రంగనాయకులు శెట్టిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు రుద్రవరంలోని జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ చిత్రపటానికి హెడ్మాస్టర్ వెంకటరమణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిని కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ జడ్పిటిసి తెలుగుదేశం నాయకులు లింగం వెంకట రంగనాయకుల శెట్టిని హెడ్మాస్టర్ వెంకటరమణ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన మల్లికార్జునుడు.



**పోడూరు , నవంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ప్రదాన కార్యలయంలో పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రావిపాడు గ్రామానికి చెందిన పంచాయితీ బోర్డు మెంబర్ సభ్యులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు వీరా మల్లికార్జునుడు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి స్పందించి అక్కడి విషయాలు అడిగినట్లు తెలిపారు. మల్లికార్జునుడు తో కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను గళమెత్తాలని, పార్టీ ప్రయోజనాల కోసం విస్తృత స్థాయిలో ఉద్యమించాలని జగన్మోహన్ రెడ్డి సూచించి నట్లు ఆయన తెలిపారు

## ఆదర్శ పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.



**రుద్రవరం నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** బాలల దినోత్సవం సందర్భంగా రుద్రవరం ఆదర్శ పాఠశాలలో వేడుకలు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ బృందంతో కలిసి స్మరణాంజలి ఘనంగా నివాళి అర్పించారు. ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బాలల దినోత్సవ ప్రాముఖ్యత, మంచి ఆచారాలు, క్రమశిక్షణ, కృషి, లక్ష్యం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది అందరూ ఒక్కొక్కరుగా మాట్లాడి, విద్యార్థుల హక్కులు, సంక్షేమం, ఐక్యత మరియు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఉపాధ్యాయ బృందం నుండి రజినీ, ఈరన్న, బషీర్ అహ్మద్, దివాకర్, రాజ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలువైన మాటలు అందించారు. ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వేడుకలలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లక్షినరసింహ స్వామి నీ దర్శించుకున్న ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త విశ్వేశ్వర్ రెడ్డి




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కార్తీకమాసం శుక్రవారం సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం లోని ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీపెన్నోబిలం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు దేవేంద్ర,విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథరెడ్డి మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్న ఎల్.కె.జి చిన్నారులు.......




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి మండలంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరం బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. తరగతి గది అందంగా అలంకరించగా, చిన్నారులు రంగురంగుల దుస్తులతో హర్షాతిరేకాల మధ్య కార్యక్రమాన్ని జరుపుకున్నారు. తరగతి గదిలో ఉన్న బ్లాక్‌బోర్డుపై హ్యాపీ చిల్డ్రన్స్ డే అని ఆకర్షణీయంగా అలంకరించగా, ఎల్.కె.జి విద్యార్థులు సమూహంగా ఫోటో దిగుతూ బాలల దినోత్సవాన్ని ప్రత్యేకంగా మార్చుకున్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి పాఠ్యేతర కార్యక్రమాలు నిర్వహించి, చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. బాలల భవిష్యత్తు వెలుగొందాలని, చదువుతో పాటు ఆటపాటల్లోనూ మెరుగై ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు.

## మా పేర్లు లేవా అయితే మాకెలా ప్రభుత్వ సరుకులు అందవా



**విడవలూరు నవంబర్ 14 ( ప్రజా జ్యోతి)** మండలం లోని వావిళ్ళ గ్రామంలో చేనేత కార్మికులు తుఫాను సహాయం మాకు అందలేదంటూ వారి ఆవేదన వ్యక్తం చేశారు తప్పిదం ఎక్కడ జరిగిందో తెలియదు కానీ లిస్టులో మా పేర్లు తొలగించారా లేక మరిచారా అన్న విషయం అర్థం కాలేదని గత 40 సంవత్సరాల నుంచి మేము చేనేతనే నమ్ముకుని బ్రతుకుతున్నా మనీ గత ప్రభుత్వంలో ఐదేళ్లపాటు మాకు సహాయం అందిందని కానీ ఇప్పుడు లిస్టులోనే నా పేరు లేదని చెప్పారు. వినేందుకే చాలా బాధాకరంగా ఉంటుందని డమ్మీ మగ్గాల వారికి సహాయం అందిందని అసలైన చేనేత మగ్గాల వారికి సహాయం అందలేదని మేము పుట్టినప్పటినుంచి చేనేతనే నమ్ముకున్నాం వేరే పని మాకు తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా గుర్తించి మాకు తగు న్యాయం చేయాలని మీడియా పూర్వకంగా కోరారు. చేనేత అందని కార్మికులు చేపూరి కమలాకర్, పాలెపు లక్ష్మి, పంచల మురళి, తదితరులు.

## విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి



**పోడూరు, నవంబర్ 14, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చిదిద్దాలని ఎస్ ఎం సి చైర్మన్ బండి అనంతలక్ష్మి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆచంట పంచాయతీ పరిధి కానుపోతు గుంట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బాలల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ముందుగా మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు మాట్లాడుతూ చదువుతోపాటు చిత్రలేఖన తో పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండాలని, అలాగే కూల్ డ్రింక్స్, నూడిల్స్ లేస్ ప్యాకెట్లు తదితర తినంబరాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. పిల్లలందరూ చదువులో రాణించి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ పెన్సిల్లు కలర్ పెన్సిళ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు కే నాగేశ్వరరావు, డి పుష్పలత, సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు, విద్యార్థులు కే మోక్షిత, జి జశ్విత శ్యామ్ గోపాలం ప్రవీణ్ భవ్య ప్రియ, వేంద్ర భవ్య, బాలం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన టీడీపీ క్రియాశీలక సభ్యుని కుటుంబానికి పార్టీ తరపున 5 లక్షల చెక్




**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** రాజుపాలెం మండలం వెలవలి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త మద్దూరు హుస్సేనయ్యకి ఆక్సిడెంట్ అయ్యి ప్రమాదవశాత్తు చనిపోవడం వలన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థన మేరకు మద్దూరు హుస్సేనయ్య భార్య మద్దూరు లక్ష్మీదేవికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి అక్షరాల 5 లక్షల రూపాయలు భీమా మంజూరు చేయగా, శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో చెక్కును ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం మద్దూరు లక్ష్మీదేవికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, వెలవలి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పొన్నపురెడ్డి ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఈ విషయమై హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ని జీవితాంతం మరవమని తెలిపారు.

## స్థానిక సమస్యల పరిశీలనలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే



**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు బొల్లవరం నందు వర్షాలు పడి డ్రైనేజీ కాలువల నందు వర్షపు నీరు పోవడం లేదని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు డ్రైనేజీ కాలువలను పరిశీలించి డ్రైనేజీ కాలువ యందు పూడికతీత పనులు చేపట్టాలని,కాలువ మీద ఉన్న అక్రమణలు తొలగించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి,ఇవి సుధాకర్ రెడ్డి,జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, మున్సిపాలిటీ ఎం ఈ శ్రీనివాసులు, డి. ఇ రాజేష్,శానిటేషన్ ఇన్స్పెక్టర్లు నూర్ భాష,సుబ్బరాయుడు ఉన్నారు.

# జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకం పైన గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం

**గిరిజన రైతుల సంక్షేమ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు - పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి**



**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలు పులివెందుల ,చక్రాయపేట, వేంపల్లి ,వేముల, లింగాల మండలాలకు సంబంధించిన గిరిజన గ్రామాల రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కేంద్రంలోని టెక్నికల్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ అయినా అలాగే స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా పేరు మీదుగా కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకాన్ని రూపొందించి గిరిజన ప్రాంతంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం, వ్యవసాయం సమగ్రంగా అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 2వ తేదీన ఈ పథకానికి రూపకల్పన చేశారు ఇందులో భాగంగా గిరిజన ప్రాంత ప్రజలను, రైతులను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఆయా గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులు విద్యా ,వైద్యము, వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకానికి రూపకల్పన చేశారని ఆయన గిరిజన రైతు ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాలలో రైతులు పండించే వివిధ రకాల పంటలు మరియు వాటి యాజమాన్య పద్ధతులు అధిక దిగుబడి సాధించడానికి కావాల్సిన మెలకువలను అలాగే పంటల సరళి సమగ్ర సస్యరక్షణ విధానాలను మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కృష్ణప్రియ గిరిజన రైతులను ఉద్దేశించి క్లుప్తంగా వివరించారు .ఈ కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతి కొరకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా రానున్న కాలంలో రైతులకు వివిధ రకాల సబ్సిడీ యూనిట్లు ఎరువులు, పురుగుమందులు అదేవిధంగా విత్తనాలను ఇచ్చే కార్యక్రమానికి నాంది కాబోతుందని రానున్న కాలంలో గిరిజన ప్రాంత రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వివిధ రకాల పనిముట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అదేవిధంగా వ్యవసాయ రంగంలో గిరిజన రైతు బిడ్డలు ఆదర్శంగా నిలవాలని గిరిజన రైతులను ఉద్దేశించి ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు శివశంకర్ రెడ్డి, చెన్నారెడ్డి, రమేష్, ఓబులేసు, చంద్రశేఖర్ రెడ్డి అలాగే టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు రైతు సేవ కేంద్రాల సిబ్బంది గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడీ సెంటర్లను బలోపేతం చేయాలి.



**పోదూరు, నవంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ పాఠశాలలో విలీనం ఆపాలని కోరుచూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) డిమాండ్ చేసింది. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని కారణం చూపి అంగన్వాడి సెంటర్లను విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తక్షణం ఆపాలని సిఐటియు డిమాండ్ చేసింది. శుక్రవారం లబ్ధిదారులతో కలిసి అంగన్వాడీ లు పెనుగొండలోని అన్ని గ్రామ సచివాలయాలలో ఈ మేరకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కే పాదుషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్య ఎక్కడ ఉందో పరిశీలించకుండానే అంగన్వాడి కేంద్రాలను విలీనం చేపట్టాలనే ప్రయత్నం అంగన్వాడీ కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు ఉన్నాయని విమర్శించారు.మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో నమోదయ్యే విధంగా చూడాలని కోరారు. ప్రైవేట్ కాన్వెంట్ల కు కూడా జీవో ఇచ్చి అంగన్వాడి ప్రీ స్కూల్స్ ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులుగా తీర్చిదిద్దే అంగన్వాడి ప్రీ స్కూల్స్ పిల్లలకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లాగే అంగన్వాడి కేంద్రాలకు "తల్లికి వందనం" అమలు చేయాలని, మెనూ క్వాంటిటీని పెంచాలని, పిల్లలకు యూనిఫామ్,టై, బెల్ట్, బూట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండే పిల్లలకు స్నాక్స్ బిస్కెట్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు కానూరు తులసి, కేయూ ఎం భవాని, ఏ విజయ, ఎన్ కృష్ణవేణి, ఎల్ ఉషశ్రీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లె హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం




**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జన్మదినమైన బాలల దినోత్సవాన్ని పులివెందుల మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణ పల్లె జిల్లాపరిషత్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర ఉద్యమానికి చేసిన కృషిని, మొదటి ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలను వివరిస్తూ, పిల్లలటే ఆయనకు చాలా ఇష్టం కనుక ఆయన జన్మదినోత్సవాన్ని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటారని, స్వాతంత్రం సిద్ధించిన తొలినాళ్లలో విభజిత భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి అమూల్యమైనదని, ఆధునిక భారతదేశానికి దశ, దిశ, నిర్దేశం చూపిన దార్శనికుడు నెహ్రూయేనని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి, కార్తీక మాస వనమహోత్సవాన్ని నిర్వహించి, విద్యార్థులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు.



**పోదూరు, నవంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి ఆధ్వర్యంలోశుక్రవారం నిర్వహించారు.. ముందుగా గ్రంథాలయ పితామహులు అయినటువంటి ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు ద్వారా గ్రంథాలయాల యొక్క ప్రాధాన్యతను, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానాన్ని చేరుకోవటానికి గ్రంథాలయ పుస్తక పటన ఏ విధంగా ఉపయోగపడుతుంది అనే విషయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి కృష్ణ గారు మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను ఉపయోగించుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని తెలియజేశారు, అదేవిధంగా కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ కె భద్రాచలం గారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలు వినియోగించుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో స్థిరపడాలని తెలియజేశారు, కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ బి వెంకట స్వామి గారు మాట్లాడుతూ గ్రంథాలయాల గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పొందాలని తద్వారా ఉన్నత స్థానాల్లో స్థిరపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు వి.వి.సిహెచ్. రమేష్, రసాయన శాస్త్ర అధ్యాపకులు ఏ వంశీ , చరిత్ర అధ్యాపకులు కే పార్థసారథి, కామర్స్ అధ్యాపకులు డి మన్మధ రావు, అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక.



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కాకినాడ లో నవంబర్ 22 మరియు 23 వ తేది జరుగు సీనియర్స్ జూడో ఛాంపియన్ షిప్ కు స్థానిక స్టేడియం జూడో అకాడమీ నందు సెక్షన్స్ ప్రస్తుత న్యూ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో లో నవంబర్ 16తేది ఉదయం 10 గంటకు నందు జరుగును. అర్హత గల క్రీడాకారులు అందరు పాల్గొనవచ్చును. ప్రస్తుత పోటీలకు హాజరు అయ్యే క్రీడాకారులు తప్పని సరిగా వారి ఆధార్ కార్డు ని తీసుకుని రావలసింది గా తెలియజేస్తున్నాము. జిల్లా జూడ అసోసియేషన్ సెక్రటరీ ఇన్ గోవిందు వివరాలకు 9989195158 ని సంప్రదించవలయును.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.



**రుద్రవరం నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** నేడు మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏయి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా 15-11-2025 వ తేదిన మూడవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి సాయంత్రం 03-00 గంటల వరకు సప్లై ఉండదు. కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తరువాత సప్లై ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు రైతులు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## హిందూ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ.



**శిరివెళ్ల నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల గ్రామంలో గల శివాలయంలో నవంబర్ 20వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనం కు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. మొదటగా శివాలయంలో పూజలు జరిపి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు, వివిధ హిందూ సంఘాలు,స్థానిక గ్రామ హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు మాట్లాడుతూ "హిందూ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం హిందూ ఐకమత్యాన్ని బలపరచడం, సనాతన సంస్కృతి పరిరక్షణ, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం నింపడం" అని వివరించారు. తదుపరి, సమ్మేళనం విజయవంతం కావడానికి గ్రామంలోని ప్రతి హిందూ బంధువు చురుకైన పాత్ర పోషించాలని, కమిటీల వారీగా బాధ్యతలు స్వీకరించి, పరస్పర సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. గ్రామ ప్రజల అంగీకారంతో సమావేశం సఫలమైంది. ఈ యొక్క కార్యక్రమాన్ని సిరివెళ్ల టౌన్ నందు కేఈ సంజీరాయుడు దగ్గర నిర్వహించబడునని తెలిపారు. అనంతరం హిందూ సమ్మేళనం కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించారు.

## నేచర్ మరియు ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** చిల్డ్రన్స్ డే సందర్భంగా పెద్దపసుపుల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలు ఎస్. జరీనా బేగం అలాగే ఎస్బిఐ ఫౌండేషన్ వైద్యులు డా.కే ఆర్ ప్రభంజన్ బాలల హక్కుల ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ "పిల్లలు దేశ భవిష్యత్తు మాత్రమే కాదు, కుటుంబం మరియు సమాజానికి వెలుగు చూపే దీపాలు" అన్నారు. ప్రతి చిన్నారికి విద్య హక్కు, రక్షణ హక్కు, ఆరోగ్య హక్కు, స్వేచ్ఛగా ఆడుకునే హక్కు సహా అన్ని ప్రాథమిక హక్కులు అందాల్సిందేనని ఆమె తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పిల్లలకు భద్రమైన వాతావరణం కల్పించాలని పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీరాజ్ సభ్యులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, ఎస్బిఐ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొని బాలల హక్కులు, ఆరోగ్య అవగాహన, బాల్య వివాహాలపై అవగాహన పరుస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ తరుపున కే బంగారు బాబు , డాక్టర్. కే ఆర్ ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్ మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్: ఎస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ పి. దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ శుభ్రతా పనుల పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్



**బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో శుభ్రతా కార్యక్రమాల అమలు మరింత సమర్థవంతంగా ఉండేలా మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఈరోజు క్లాక్ టవర్ రోడ్‌తో పాటు పలు ప్రధాన రహదారులు, వార్డుల్లో స్వయంగా పర్యటించారు. స్థానికంగా జరుగుతున్న శుభ్రత పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్, శానిటరీ సిబ్బంది మరియు శానిటరీ సెక్రటరీలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. కమిషనర్ రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి ప్రాంతంలో చెత్త సేకరణ ప్రతిరోజూ నిర్దిష్ట సమయానికి పూర్తవాలి. డ్రైనేజీ లైన్లను నియమితంగా పరిశీలించి ఎక్కడైనా బ్లాకేజీలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు.బాపట్లను మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో పురపాలక సంఘం నిరంతరం శ్రమిస్తోందని కమిషనర్ తెలిపారు.

# యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండలస్థాయి ప్రాథమికోన్నత పాఠశాల ప్రతిభా పాటవ పోటీలు






- అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు
- ప్రథమ , ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రాథమిక పాఠశాలల పిల్లలకు మండల స్థాయి ప్రతిభా పాటవ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను మండల కేంద్రంలో గల దివ్యజ్ఞాన సమాజం మందిరంలో నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రాథమిక పాఠశాల నుండి 4,5 వ తరగతుల నుండి నలుగురి పిల్లలు కలిపి ఒక గ్రూప్ గా ఏర్పడి ఈ పోటీలలో పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్ గణితం , పరిసరాల విజ్ఞానం , సెమిస్టర్ -1 వరకు అయిన సిలబస్ ,జనరల్ నాలెడ్జ్ లపై విద్యారులకు పోటీలను నిర్వహించారు.. ఈ పోటీలలో బహుళ ఉపాద్యాయ పాఠశాలకు సంబంధించి ఎం.పి.పి.ఎస్ పొందూరు 1 ప్రథమ స్థానంలో,కొంచాడ ఎం.పి.యూ.పి.ఎస్ రెండవ స్థానంలో నిలవగా ,ఎం.పి.పి.ఎస్ పొందూరు 4 నాల్గవ స్థానంలో నిలిచారు. వీరితో పాటు ఇద్దరు ఉపాద్యాయులు ఉన్న పాఠశాల విభాగంలో ఎం.పి.పి.ఎస్ గూనాన పేట ప్రథమ స్థానంలో, ఎం.పి.పి.ఎస్ గంగ్రేడు ద్వితీయ , ఎం.పి.పి.ఎస్ లచ్చయ్య పేట తృతీయ స్థానంలో నిలిచారు. వివిధ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు కేత రాము జ్ఞాపకార్థం కేత నాగేశ్వర రావు మెమోటోలను , నగదు బహుమతి యంగ్ స్టార్ అధ్యక్షులు బాసా ఆనంద్ మోహన్ , ప్లాంకులను అధ్యక్షులు గుడ్ల చంద్ర శేఖర్ రావు , వాటర్ బాటిల్ లను ఉపాద్యాయులు అనకాపల్లి సోమేశ్వర రావు , బెజ్జిపురం యూత్ క్లబ్ కాళ్ళ శ్రావణి పెన్ లను , సర్టిఫికెట్స్ ,మెడల్స్ లను ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ పొందూరు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మన్యాన వెంకటరావు, సాహితీ కార్యదర్శి గిడిజాల భాస్కర రావు , కోశాది కారి కోరుకొండ విజయ్ కుమార్ , కార్యవర్గ సభ్యులు మొగదాల రమణా రావు , కేత నాగేశ్వర రావు , బలివాడ శివకుమార్ , మల్లిక రమణ మూర్తి , వడగా సూర్యారావు , పసుపు రెడ్డి శ్రీనివాస రావు , ఆచంట మనోహర్ రావు , గుడిశా జనరల్ గుప్త , దుంపా రవికుమార్ , ఎం మనోహర్ రావు , అనకాపల్లి సోమ శేఖర్ వివిధ పాఠశాలలు ఉపాద్యాయులు పాల్గొన్నారు.


# త్రిమూర్తులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం

- త్రినాథ త్రివటి ధర్మ క్షేత్రం వద్ద విశేషంగా పూజలు
- ఈ నెల 15 న సర్వ ఏకాదశి సందర్భంగా దైవకీర్తనలు , భజనలు ఏర్పాటు
- 24 గంటల పాటు మహా యాగాహం
- 16 వ తేదీన మహా అన్న ప్రసాద సమారాధన కార్యక్రమం




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:**త్రిమూర్తులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం అని త్రినాథ త్రివటి ధర్మ క్షేత్రం జ్యోతి స్వామి, మాజీ సర్పంచ్ పెద్దింటి రవిబాబు , త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అత్యంత పవిత్రమైన కార్తీకమాసాన్ని పురస్కరించుకుని పొందూరు మండలం బాణం రోడ్డులో స్వయంగా వెలసియున్న మూడు మర్రి చెట్లు వద్ద నేడు శనివారం నాడు సర్వ ఏకాదశి సందర్భంగా సుమారు పది , పదిహేను గ్రామాల నుండి భజన బృందాలు పాల్గొని దైవ కీర్తనలు , భజనలు జరుపబడునని తెలిపారు. వీటితో పాటు శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు 24 గంటలు మహా యాగాహం ఘనంగా నిర్వహించబడునని పేర్కొన్నారు.అనంతరం నాల్గవ ఆదివారం ద్వాదశ సందర్భంగా బాణం గ్రామ ప్రజలచే మహా అన్న ప్రసాద సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని త్రినాథ స్వామివారి కరుణా కటాక్షనానికి పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు .అలాగే ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారం అందజేసి త్రినాథ త్రివటి ధర్మక్షేత్రం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ

ఘనంగా బాల బాలికల దినోత్సవం

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని,ఆధునిక దేవాలయాలని గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ అన్నారు.కిర్లంపూడి మండలం గెద్దనాపల్లిలో ఉన్న గ్రంథాలయంలో 585 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా సూరిశెట్టి వెంకటశివ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ వారోత్సవాలులో భాగంగా మొదటి రోజైన శుక్రవారం చిన్నారులచే బాలల దినోత్సవం సందర్బంగా ఘనంగా నిర్వహించచారు.ఈ సందర్బంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని నెహ్రు పుట్టినరోజు సందర్బంగా నవంబర్ 14 మొదలుకుని 20 వ తేది వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకోవడం అనవాయితీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీశెట్టి సూరిబాబు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డైరీ ఉద్యోగుల కిడ్నాప్ కలకలం పై మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ఫైర్



**ఆళ్లగడ్డ నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** నంద్యాల విజయ మిల్క్ డైరీ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించేందుకు వెళుతున్న ఇద్దరు ఉద్యోగులను ఆళ్లగడ్డలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు వాహనంలో బలవంతంగా ఎక్కించుకొని వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి స్పందించారు. ఆళ్లగడ్డ టౌన్ స్టేషన్ సీ.ఐ యుగంధర్ ను కలిసి సంఘటన పూర్వాపరాలను ఆయన వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనాగరిక పాలన కొనసాగుతున్నదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిల్క్ డైరీ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహించేందుకు వెళుతున్న ఉద్యోగులు టిఫిన్ చేస్తుండగా వారిని వాహనంలో బలవంతంగా ఎక్కించుకుని వెళ్లారని తెలిపారు. ఇంత చిన్నస్థాయి ఉద్యోగులను కూడా ప్రత్యర్థులు టార్గెట్ చేస్తుండడం ఎంతో హేయనీయమని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మ్యాక్స్ చట్టాలను తీసుకొని వచ్చి చైర్మన్ లను ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా చట్టం చేయడం జరిగిందని.. ఇప్పుడు అదే ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని నిబంధనలను తుంగలో తొక్కి అదే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుండడంను మాజీ ఎమ్మెల్యే గంగుల తీవ్రంగా ఖండించారు. ఈ విషయాన్ని తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని, అవసరమైతే కోర్టు ద్వారా కూడా న్యాయ పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే గంగుల వివరించారు.

## చెన్నకేశవ స్వామి ఆలయంలో కార్తీకమాసం పూజలు



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లోనే చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి భక్తులు కార్తిక మాసం పూజలు నిర్వహించారు. ఆలయం ను దీపాలతో అలంకరించి స్వామికి ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, కల్పనమ్మ దంపతులు చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవ



**శిరివెళ్ల నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల టౌన్ నందు గల 58వగ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారిని సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ప్రాముఖ్యత పఠనాశక్తి వలన ఉపయోగాలు మంచి మాటలు వంటి ఉపయోగపడే అనేక విషయాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ మహబూబ్ బాషా, రిటైర్డ్ ఐటి కాలేజ్ ప్రిన్సిపల్ నాగరాజు, రిటైర్డ్ హెచ్ఎం రామకృష్ణ, పోస్ట్మాన్ ఖాజా హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు దాడిచర్ల సర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు రమణ, మధు, సుధాకర్, జంబులయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మట్లి పంచాయతీలో సహకార సంఘం 72వ వార్షికోత్సవం



**వీరబల్లి నవంబర్ 14 ప్రజా జ్యోతి** మొదటి రోజే శుక్రవారం మట్టి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగరాజు నాయుడు, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీ ప్రకాష్ సహకార జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహకార శాఖ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ భారత దేశంలో సహకార ఉద్యమానికి పండిట్ జోహార్ లాల్ నెహ్రూ ఆధ్యుడని ప్రతి సంవత్సరం నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14వ తేదీన సహకార వార్షికోత్సవం చేస్తామని అన్నారు. ఇప్పుడు 20వ వార్షికోత్సవ దేశవ్యాప్తంగా అన్ని సహకార సంఘాలు ఈ ఉత్సవాలు జరుపుకుంటాయని తెలిపారు. మట్లి సహకార సంఘం చైర్ పర్సన్ నాగరాజు నాయుడు మాట్లాడుతూ ఇప్పటి వరకు 294 మంది రైతులకు 3.10 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 366 మందికి 12.51 కోట్లు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేశామని తెలిపారు. పొద్దుటూరు సహకారం శిక్షణ కేంద్రం ఫ్యాక్టరీ సాయినాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగులకు మరియు సహకార సిబ్బందికి ప్రతి సంవత్సరం శిక్షణ తరగతులు నియమిస్తామని నిరుద్యోగులకు సహకార శిక్షణ ఆరు నెలలు పాటు పొందిన తర్వాత ప్రభుత్వం తరఫున సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు ఆంజనేయులు, వెంకటరమణ,సబ్ డివిజనల్ సహకార శాఖ అధికారి ఎస్ఎండి హాబిబుల్లా మరియు సంఘం సీఈఓ జాఫర్ వాలి,ఇన్ సెక్టర్ శివ ప్రసాద్, డిసిసిబి సూపర్ వైజర్ ప్రదీప్ రెడ్డి,సంఘంసిబ్బంది సాయి ప్రకాష్, నరసింహులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు మండలం, తువ్వపల్లె క్రాస్ రోడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల సమర్పించి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి. కె. సురేష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర అనంతరం మొట్టమొదటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూకి బాలలు అంటే ఆయనకు ఎంతో ప్రేమ కనుక ఆయన పుట్టినరోజు నవంబర్ 14 దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం గా నిర్వహించుకుంటున్నారని అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల నందు వివిధ ఆటలు పోటీ నిర్వహించి,పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం తో పాటు విద్యార్థిని విద్యార్థులందరికీ చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మసేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శీను పాల్గొన్నారు.

# పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కార కార్యక్రమం




**ఆళ్లగడ్డ నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూజీ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ అరుణోదయ యుపి స్కూల్లో కరస్పాండెంట్ మరియు అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో హెచ్ఎం ఇమామ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందంతో కలిసి నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి జాతీయ పతాకాలతో చాచా నెహ్రూ జి అమర్ రహే భారత్ మాతాకీ జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ గారు భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీతోపాటు ఎన్నో ఉద్యమాలలో పాల్గొని జైలు జీవితం గడిపి బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకించి మాతృభూమి విముక్తి కొరకు ప్రజలలో స్వాతంత్ర్య కాంచన ప్రేరణ పోరాట పటిమ భారతీయుల గుండెల్లో చిరస్వనియంగా నిలిచిపోయాయి స్వాతంత్రం వచ్చిన తర్వాత తొలి ప్రధానిగా పదిహేను సంవత్సరాలు భారతదేశాన్ని శాంతియుతంగా ప్రగతి మార్గంలో నడిపించిన నవభారత నిర్మాత శాంతిదూత సహనశీలి నెహ్రూజీ పిల్లలు పూల మొక్కలు లాంటి వారిని పిల్లలను ప్రేమగా కంటికి రెప్పల చూసుకోవాలని నేటి బాలలే రేపటి భావి పౌరులని జాతికి ఉద్బోధించారు సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాధ్యత వహించి సంస్కారవంతమైన విద్యను అందించి మహనీయుల జీవిత చరిత్రను మన భారతీయ సంస్కృతిని సమాజం పట్ల ఎలా ఉండాలి అన్న విషయాన్ని దేశభక్తిని పెంపొందించి నేడు టెక్నాలజీ ఇంటర్నెట్ పెరిగిపోవడం వల్ల విద్యార్థులలో చెడు భావాలు వైఫ్ వెళ్లకుండా చెప్పడం పిల్లలకు జింక్ ఫుడ్ ఆహారాన్ని తీసుకోకూడదని చెప్పడం ఆరోగ్య వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా ఎదిగి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు

# అధికారులు గ్రామాల్లో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలి.

మండల పరిషత్ సమావేశంలో జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు




**పోడూరు,నవంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).న్యూస్** సర్పంచులు, ఎంపీటీసీలను సమన్వయం చేసుకొని అధికారులు గ్రామాల్లో సమస్యలను పూర్తిస్థారు లో పరిష్కరించాలని పోడూరు జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలపరిషత్ సర్వసభ్యసమావేశం శుక్రవారం ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు వద్దకు వచ్చి ప్రజలు సమస్యలు చెప్పుకుంటారని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు దృష్టికి తీసుకొచ్చినప్పుడు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కొమ్ముచిక్కాల నుంచి లంకలకోడేరు వెళ్లే ఆర్అండ్ రోడ్డు కావవరం వద్ద పెద్దపెద్ద గోతులుతో అధ్వానంగా ఉందని వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ఆర్జిండ్కి అధికారులను కోరారు. సమావేశం లో పలువురు ఎంపీటీసీలు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎంపీటీసీలకు నెల నెలా ఇచ్చే రూ.3వేలు గౌరవవేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కొత్తగా ఇచ్చిన డిజిటల్ రేషన్ కార్డులు తప్పులు తడకలుగా ఉన్నాయని వాటిని సరిచేసి కొత్తకార్డులు ఇవ్వాలని పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజారావు కోరారు. ఈసమావేశంలో వైస్ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ, ఎంపీడీవో బి. మంగాకుమారి, తహశిల్దార్ ఎస్ఎం.ఫాజిల్, సర్పంచులు, ఎల పీటీసీలు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ తరఫున ప్రజలకు సేవలు అందిస్తున్న వారిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదు





**తాళ్లపూడి, నవంబర్ 14 ప్రజాజ్యోతి న్యూస్** తమ సొంత ప్రాంతమైన కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు ప్రభుత్వ హాస్పిటల్స్ కు కావలసిన వస్తువులను సైతం తమ ట్రస్ట్ తరుపు నుంచి అందించి.అంతే కాకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న (పిఫోర్ )కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని పోచవరం, రాగోలపల్లి తుపాకులగూడెం లో ఉన్న గ్రామాల ప్రజలకు ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగిందని ఇటీవల సంబంధించిన మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన పేదలకు ఆర్థికంగా సహాయం చేసిన ట్రస్ట్ ఫౌండర్ బిషప్ గెడ్డం. విలియమ్స్ మరియు వారి కుమారుడు ట్రస్ట్ చైర్మన్ గెడ్డం.మనష్షే మీద గ్రామంలోని కొంతమంది కావాలనే ఉద్దేశపూర్వకంగా మత ప్రచారాలకు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారని ఆ ఫిర్యాదులో వాస్తవాలు లేవని ఎటువంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని అవసరమైతే వచ్చిన ఫిర్యాదు పై ఎటువంటి విచారణ అయిన జరుపుకోవచ్చునని పోచవరం,రాగోలపల్లి గ్రామస్తుల టస్ట్ సభ్యులు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకి, తాసిల్దార్ లక్ష్మీ లావణ్య కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన వారిపై ఇటువంటి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు

# స్వఛ్ఛ ఆంధ్రపై కట్టుదిట్టమైన అమలు

: కలెక్టర్



**బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యాచరణను జిల్లాలో జయప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సూచించారు. శు క్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడారు.ప్రజల్లో వ్యక్తిగత, సామాజిక శుభ్రతపై అవగాహన పెంచాలని, నవంబర్ 19 న జరగనున్న వ్యక్తిగత మరుగుదొడ్ల దినోత్సవం నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. రుతుపవనాల మార్పు సమయంలో అనుసరించాల్సిన ఆరోగ్య నియమాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన ప్రజలతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను చేర్చాలని, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాస్థాయి కార్యక్రమం నగరం మండలం ఎస్.వి.ఆర్ కళాశాలలో జరుగుతుందని చెప్పారు. అన్ని అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచి ంచారు. సమావేశంలో సిపిఓ షాలేము రాజు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం.



**పోడూరు, నవంబర్ 14,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాహుల్ సామాజిక సేవా సంస్థ అద్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బాలలు దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పాలకొల్లు బంగారు వారి చెర్వు గట్టు న గల యస్ కె.పి.స్పెషల్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో మన భారత దేశం ప్రధమ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు మరియు వైసిపి జిల్లా కార్యదర్శి శంకరాపు శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఆనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు చాక్లెట్స్ బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కె సాయి సరస్వతి, ఏ. మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విభిన్న వేషధారణలో పిల్లలు



**దువ్వూరు,నవంబర్ 14 ( ప్రజా జ్యోతి న్యూస్ )**ప్రతి సంవత్సరం భారతదేశ మాజీ ప్రధాని నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14వ తేదీన జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని దువ్వూరు మండలం దువ్వూరు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి -4 కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల ,దేశనాయకుల వేషధారణతో అలరించారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు సెక్టార్ సూపర్ వైజర్ వరలక్ష్మి,అంగన్వాడీ టీచర్స్ అయేషా, రూహనో బి, కవిత,లీలా,శుభభద్రమ్మ మరియు అంగన్వాడీ హెల్పర్లు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొంతా తుఫాన్ ప్రభావితులకు ఎమ్మెల్యే రవికుమార్ ఆపన్నహస్తం

- చేనేత సోదరులకు ఉచిత నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సోదరుడు మాజీ పి. ఎ .సి.ఎస్ చైర్మన్ కూన సత్యా రావు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :**మెంతా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పొందూరు మండలం లోని తోలాపి గ్రామ చేనేత సోదరులకు ఆమదాలవలస శాసనసభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆపన్నహస్తం అందించారు. తుఫాన్ కారణంగా ఆర్థికంగా నష్టపోయిన చేనేత కార్మిక కుటుంబాలకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రవికుమార్ సోదరుడు అయినటువంటి కూన వెంకట సత్యనారాయణ ఉచిత నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన సత్యా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లప్పుడూ చేనేత కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చాలా సమర్థవంతంగా చేసామని కూటమి ప్రభుత్వం , అధికారులు కలిసి సమిష్టి కృషి చేశారని తెలిపారు. విపత్తు కాలం లో చాలా సమర్థవంతంగా పనిచేశారన్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే రవికుమార్ కు, కూన సత్యారావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మాజీ ఎంపీటీసీ పప్పల అప్పల నాయుడు , పి. ఎ.సి.ఎస్ డైరెక్టర్ దుంపల సత్యం , ఎంపీటీసీ కల్యాణి , ఉప సర్పంచ్ శ్రీనివాస రావు ,ప్రజా ప్రతినిధులు , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## గాయపడిన విద్యార్థులకు ఏపీటీఎఫ్ ఆర్థిక సాయం అందజేత



**తాళ్లపూడి ,నవంబర్ 14, ప్రజాజ్యోతి న్యూస్** ఇటీవల ప్రమాదంలో గాయపడి కాళ్ళు విరిగిన వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏపీటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు మరియు ఉపాధ్యాయులు, స్నేహితులు కలిసి ప్రమాదానికి గురైన బోడపాటి ధరణి, గండి శ్రీలక్ష్మి, మెల్లిమి పోసమ్మకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. తన పిలుపు మేరకు ఆర్థిక సాయం అందించిన ఉపాధ్యాయులు, స్నేహితులకు మరియు ఉచిత వైద్య సాయం అందించిన హాస్పిటల్ నిర్వాహకులు సుధీర్ మరియు గూడా రాజుల ను డిడి రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు తో పాటు మహిళా ఉపాధ్యాయులు శేషాబాయమ్మ, కనకదుర్గ, పద్మావతి, ఉపాధ్యాయులు శంకరం, నాని, రామకృష్ణ, సనపల రాజశేఖర్ తదితరులు ఉన్నారు

# డిజిటల్ అరెస్ట్ కేసులో అంతర్ రాష్ట్ర ముఠా అరెస్టు..12 మంది అరెస్టు

**రూ.12,58,000 నగదు, 17 సెల్ ఫోన్స్, బ్యాంక్ పాస్ బుక్-13, చెక్ బుక్-6, ఏటీఎం కార్డ్స్-52, సిమ్ కార్డ్స్ 16, ఆధార్ కార్డులు-6 స్వాధీనం చేసుకున్న వేంపల్లి పోలీసులు**

**డిజిటల్ అరెస్టు లేదు..అప్రమత్తంగా ఉండాలి..పోలీసులు వాట్సాప్ కాల్ చేయరు..అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే జిల్లా పోలీస్ సైబర్ క్రైమ్ వాట్సాప్ నెంబర్ 9121100686 లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలి ... జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచన**

**నవంబర్ 14 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచ్చికేత్ విశ్వనాథ్ ఐ. పి. ఎస్ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి బి.మురళి ఆద్వర్యం లో వేంపల్లి యు జి పి ఎస్ సి.ఐ టి. నరసింహులు, ఎస్. ఐ రంగా రావు ఇంకా కొన్ని స్పెషల్ టీమ్స్ గా ఏర్పడి వేంపల్లి యు. జి. పి.ఎస్ నందు నమోదు కాబడిన డిజిటల్ అరెస్ట్ కేసును డెటెక్ట్ చేసి అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులైన ముంబాయి, మహారాష్ట్ర కు చెందిన ఒకరిని, రాజస్తాన్ రాష్ట్రాని కి చెందిన ఒకరిని, ప్రకాశం జిల్లా కు చెందిన 6 గురు, కడప జిల్లా కు చెందిన ముగ్గురిని, తెలంగాణా కు చెందిన ఒకరిని మొత్తం 12 మంది ముద్దాయిలను ఈ రోజు అనగా 14.11.2025 వ తేదీ న ఉదయం సుమారు 9 గంటలకు వేంపల్లి బై పాస్ రోడ్డు నందు గల హనుమాన్ జంక్షన్ నందు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. అరెస్ట్ చేసిన ముద్దాయిల నుండి రూ.12,58,000/- రూపాయలు నగదు, సెల్ ఫోన్స్-17, బ్యాంక్ పాస్ బుక్-13, చెక్ బుక్ లు -6 ఏటీఎం కార్డ్స్-52, సిమ్ కార్డ్స్ 16, ఆధార్ కార్డులు-6 లు సీజ్ చేసి అరెస్టు చేయడం అయినది. డిజిటల్ అరెస్టు కేసును త్వరిత గతిన దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేయడం లో కీలక పాత్ర పోషించినటువంటి ప్రత్యేక టీం లలో గల పులివెందుల డి.ఎస్.పి బి. మురళి, వేంపల్లి సి. ఐ టి నరసింహులు, ఎస్పై రంగా రావు, సైబర్ క్రైమ్ సీఐ మధు సూధన రెడ్డి, అలాగే ఎస్పై జీవన్ రెడ్డి మరియు సిబ్బంది లను జిల్లా ఎస్పీ అభినంధించడం జరిగినది.

**డిజిటల్ అరెస్ట్ మోడస్ ఆపరేటింగ్ :**

డిజిటల్ అరెస్ట్ మోడస్ ఆపరేటింగ్ మొదలు సైబర్ క్రైమ్ మోసగాళ్లకు కు ముఖ్యం గా వయసు మళ్ళిన వ్యక్తులకు ఫోన్ చేసి లేక వాట్సప్ వీడియో కాల్స్ ద్వారా ఫోన్ చేసి వారి ఆధార్ కార్డు చూపించి మీ మీద ఎక్కువ సిమ్ కార్డ్స్ తీసుకుని కొంత మంది ముద్దాయిలు 'డిల్లీ నందు హ్యూమన్ ట్రాఫిక్ , మనీ ల్యాండరింగ్ మీద మీపై నమోదు అయినట్లు బయపెడతారు. బాధితులు నమ్మే విధంగా వారికి మోసగాళు ,, నిజంగా వాట్సఅప్ కాల్ ఫేక్ ఎఫ్ఐఆర్ పంపి నిజమైనది గా నమ్మిస్తారు. డిల్లీ నందు ఒక ముద్దాయిని ఢిల్లీ పోలీస్/ సిబిఐ ఢిల్లీ పోలీస్వారు అరెస్టు చేసినట్లు, అతను మీ పేర్లు చెప్పారని, అందువలన మేము మీ మీద ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినట్లు తెలియజేస్తారు. మీ మీద ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినందున మీరు ఒక రూమ్ లోకి పోయి ఎవరు లేకుండా వుండే విధంగా చూసుకుని, గది గడియ పెట్టమని చెప్పి వాట్సప్ ద్వారా వీడియో కాల్ నందు విచారణ కు హాజరుగా వుండాలని లేకపోతే వెంటనే ఢిల్లీ పోలీస్ / సిబిఐ అరెస్టు చేస్తారని భయపెడతారు. మీరు డిజిటల్ అరెస్టు లో వున్నారు కావున మీరు ఈ విషయం ఎవరికి చెప్పకూడదు అని చెప్పి ఒక వేళ చెప్పితే నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ 1923 క్రింద 5 సంవత్సరములు జైల్ శిక్ష అని భయపెడతారు. బాధితులను ను భయపెట్టాలని కొన్ని ఫేక్ సుప్రీం కోర్ట్ కాపీలను కూడా వాట్సప్ ద్వారా పంపుతారు. బాధితుల మీద నమోదు అయిన కేసును ఢిల్లీ పోలీస్ / సి.బి.ఐ ముంబై అని లేక సిబిఐ ఢిల్లీ అని చెప్పి అందరూ కూడా ఫేక్ పోలీస్ అయినా, నిజమైన పోలీసులు అని నమ్మించే విధంగా పోలీస్ యూనిఫాం లో వుంటారు. కోర్టు నందు ఢిల్లీ నందు అరెస్టు కాబడిన వ్యక్తి ని హాజరు పెట్టినట్లు, అందుకు బాధితులను కూడా అరెస్టు చేసే విధంగా అరెస్టు వారెంట్ ఇచ్చినట్లు, ఫేక్ జడ్జ్ కూడా వాట్సాప్ వీడియో కాల్ మాట్లాడి భయపెడతారు. మిమ్ములను 24 గంటల లో అరెస్టు చేసి విచారించవలేనని జడ్జ్ లేక సి.బి.ఐ ఎస్పీ చెప్పినట్లు నమ్మిస్తారు. అలా డిల్లీ రాని పక్షం లో 24 గంటల కూడా గల సిబిఐ వారితో అరెస్టు చేయిస్తామని భయపెడతారు. సుమారు మొదట ఒక నెల డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయరు, మొదలు ఎఫ్ ఐ ఆర్ ఆయినట్లు అరెస్టు చేస్తారని నమ్మిస్తారు. అరెస్టు నుండి తప్పించు కోవాలి అంటే మీరు కొంత మొత్తం డిపాజిట్ చేయాలని చెప్పి ఎన్ని బ్యాంక్ అకౌంట్స్ వివరములు చెప్పమని అడుగుతారు. విచారణ లో మీరు నిర్ధోషి అవునో కాదో తేలుతుంది అంతవరకు మిమ్ములను అరెస్టు చేయకుండా వుండాలంటే కొంత మొత్తం ఫిక్స్ డిపాజిట్ చేయాలని ఒప్పిస్తారు. మీరు విచారణ లో నిర్ధోషి అయితే తిరిగి మీరు పంపిన అమౌంట్ తిరిగి మీ అకౌంట్స్ లో జమ చేయడం జరుగుతుంది అని నమ్మిస్తారు. డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేస్తే తన మీద వెంటనే చర్య తీసుకోరని అరెస్టు చేయరాని కొన్ని రోజులు వాట్సప్ వీడియో కాల్ ద్వారా విచారించరు, ఇంకా ఎక్కువ విచారణ ఈ కేసులో ధర్యాప్తు చేయాలని చెప్పుతారు. సైబర్ మోసగాళ్ల మాటలు చివరికి నమ్మి వారు చెప్పిన అక్కౌంట్స్ కు డబ్బులు ఆర్ టి జి ఎస్ / యూపీఐ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసుకుని తర్వాత అందరూ కూడా సెల్ ఫోన్స్/ వాట్సప్ కాల్స్ అన్నీ స్విచ్ ఆఫ్ చేసుకుంటారు.

**ముద్దాయిల వివరములు:-**

ఏ1.ఆర్ నరసింహ అలియాస్ నవీన్, వయస్సు 35 సంవత్సరాలు (14.12.1989), తండ్రి రామానంద నాయక్, కులం: సరస్వతి బ్రాంహిన్, విశాల్ కృపా, శివమొగ్గ రోడ్, హొసనగర, శివమొగ్గ, కర్ణాటక రాష్ట్రం, సెల్ నం. 8660645669. ఆధార్ కార్డు నం. 6015-4112-0309. ఇతను బిబిఎం వరకు చదువుకొని, అక్కౌంట్స్ గురించి తెలుసుకొని టెలిగ్రాం గ్రూప్స్ ద్వారా అక్కౌంట్స్ వివరములు సేకరిస్తాడు. ఇతను గత కొన్ని నెలలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక లకు సంభంధించిన వికయిధ వ్యక్తులకు డబ్బులు ఆశ చూపి వారి వద్ద నుండి కొత్త బ్యాంక్ అకౌంట్స్ సేకరిస్తాడు. మొదట ఇతనికి బ్యాంక్ అకౌంట్స్ ఇచ్చిన వారికి కమీషన్ డబ్బులు బాగా ఇచ్చి తర్వాత వారిని తన ఏజెంట్ లు గా తయారు చేసి ఫీల్డ్ లెవెల్ బ్యాంక్ అకౌంట్స్ సేకరించుటకు ఉపయోగించుకుంటాడు. ఏ రోజు అయితే డిజిటల్ అరెస్ట్ ద్వారా డబ్బులు డిపాజిట్ అవుతాయో ఆరోజు అక్కౌంట్స్ హోల్డర్స్ ను బొంబాయి కి పిలిపించుకుని అన్నీ వివరములు తన పైన ఉన్నటువంటి వారికి అందజేస్తాడు. డబ్బులు జమ అయిన వెంటనే సదరు అమౌంట్ లను బ్రో పే కంపెనీ వారు సమాచారం తెలుసుకుని డబ్బును వారికి తెలిసిన అకౌంట్స్ ట్రాన్స్ఫర్ చేసుకుని క్రిప్టో కరెన్సీ గాని లేక నగదు రూపకం గా తీసుకుంటారు. అక్కౌంట్స్ ను తీసుకుని రావడానికి వీలును బట్టి విమాన టిక్కెట్లు కూడా బ్రో పే కంపెనీ తరుపున తీసిపంపుతాడు లేక బస్సు, రైల్ టికెట్ కూడా బుక్ చేసి వాటి వివరములు టెలిగ్రాం ద్వారా పంపుతాడు. కంపెనీ వారు ఇచ్చినటువంటి సెల్ ఫోన్ లలో మొబైలు బ్యాంక్ యాప్ డౌన్లోడ్ చేసి వాటి వివరములు అందులో ఎంటర్ చేసి తర్వాత పడిన డబ్బులు ట్రాన్స్ఫర్ చేయడం అవుతాది. ఏ2. పీయూష్ తేలి, వయస్సు 25 సంవత్సరాలు, తండ్రి అశోక్ కుమార్ తేలి, కులం : తెలి, వృత్తి: హోటల్ మేనేజింగ్, ధార్జి దగ్గర, టెంపుల్, పార్తాపూర్ రోడ్, పలోడా బ్లాక్ గాధి, బాన్సువాడ, రాజస్థాన్ రాష్ట్రం, సెల్ నెం.8849613073. ఇతను డిగ్రీ వరకు చదువుకుని, అమౌంట్స్ ఏ విధం గా ట్రాన్స్ఫర్ చేయాలని అనే విషయం నేర్చుకున్నాడు. మొదట ఇతను దుబాయి నందు కొన్ని సంవత్సరములు పని చేసి అక్కడి అతను ఇచ్చిన సలహా మేరకు ముంబయి కి వచ్చి బ్రో పే కంపెనీ తరుపున పనిచేయుచున్నాడు. నవీన్ దగ్గర తనకు కావాల్సిన బ్యాంకు ఆకౌంట్స్ తీసుకుని డబ్బు ట్రాన్స్ఫర్ చేసుకుని తిరిగి ఫోన్స్ ఇస్తాడు. ఇతను బ్రో పే కంపెనీ తరుపున వుంటూ అదే విధంగా వారి ఆదేశాల మేరకు ఒక లాడ్జీ ని బాడుగకు తీసుకుని అందులో సైబర్ నేరగాళ్లు బ్యాంక్ అకౌంట్స్ తీసుకొని వచ్చే వారికి వుండే విధంగా రూమ్ లు బాడుగకు ఇస్తాడు. ఏ3. గగ్గేరి రవి చంద్ర అలియాస్ రవీంద్ర, వయస్సు 22 సంవత్సరాలు, తండ్రి వెంకట్ రావు, కమ్మ కులం, వృత్తి: బీటెక్ 2ఇయర్ డ్రాప్ అవుట్. గుడిపూడివారిపాలెం గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, సెల్ నెం.7842659570. ఏ4. భూపతి ప్రశాంత్, వయస్సు 20 సంవత్సరాలు, తండ్రి వెంకటేష్, కమ్మ కులం, వృత్తి: విద్యార్థి, మాచవరం గ్రామం, నాగుల ఉప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా ఇద్దరూ కూడా మొదటగా టెలిగ్రామ్ ద్వారా బొంబాయి కి నవీన్ కు బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేసి బ్యాంక్ పాస్ బుక్స్, అకౌంట్స్ వీరే ఇచ్చేవారు. తర్వాత కొంతమంది ఫ్రెండ్స్ మరియు రిలేటివ్స్ కు ఎక్కువ డబ్బులు ఇస్తారని ఆశ చూపి బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేసే విధంగా చేసినారు. వీరు ఇరువురూ చాలా సార్లు ఇతరుల వద్ద బ్యాంక్ అక్కౌంట్స్ కు సంభంధించిన ఏటీఎం కార్డ్, బ్యాంక్ పాస్ బుక్స్ తీసుకుని ఫ్లైట్లో బొంబాయి కి పోయి ఇవ్వడం జరిగినది. ఏ5. అన్నపురెడ్డి పోతు రాజు, వయస్సు 23 సంవత్సరాలు, తండ్రి హనుమంత్ రావు, దొమ్మర ద్వారా



కులం, వృత్తి: మెకానిక్, మాచవరం గ్రామం, నాగుల ఉప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా. ఏ6. చెన్నపురెడ్డి పెద్ద బ్రహ్మ రెడ్డి, వయస్సు 28 సంవత్సరాలు, తండ్రి. ఏడుకొండలు, రెడ్డి కులాల వారీగా, వృత్తి: డ్రైవర్, రెడ్డిపాలెం గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, సెల్ నెం.8106168869 ఇరువురూ కూడా డబ్బులకు ఆశపడి కొత్త బ్యాంక్ అకౌంట్స్ ఓపెన్ చేసి ఏటీఎం కార్డ్, బ్యాంకు పాస్బుక్కులు ఇవ్వడం జరిగినది. ఏ7. ఉడుముల వెంకట రెడ్డి, వయస్సు 21 సంవత్సరాలు, మస్తాన్ రెడ్డి, వృత్తి: డిగ్రీఫైనల్ ఇయర్ స్టూడెంట్, తేలుకుట్ల గ్రామం, దైద పోస్ట్, గురజాల మండలం, పల్నాడు జిల్లా ఇప్పుడు కోటరిపాడు, గుంటూరు టౌన్, ఆంధ్రప్రదేశ్, సెల్ నెం.9959753302. ఏ8. చిన్నపురెడ్డి బ్రహ్మ రెడ్డి, వయస్సు 21 సంవత్సరాలు, తండ్రి. నారాయణ, ఇ. నం..76-97, స్వాతి థియేటర్ పక్కన, భవానీపురం, విజయవాడ, కృష్ణా జిల్లా, సెల్ నెం.9100280869. వీరు ఇరువురూ ప్రకాశం, విజయవాడ చుట్టుపక్కల ఓపెన్ అయిన బ్యాంక్ అకౌంట్స్ , ఏటీఎం కార్డ్స్, బ్యాంక్ పాస్ బుక్స్ సిమ్ కార్డులు తీసుకుని రవిచంద్ర, ప్రశాంత్, పెద్ద బ్రహ్మ రెడ్డి ఆదేశాల మేరకు వారిని తీసుకుని విమానం లో కానీ ట్రైన్స్ లో పోయి ముంబాయి నందు గల నవీన్ కు ఇస్తూ వుంటారు. ఈ విధంగా ఒక సారి పోయి వస్తే .5,000/- రూపాయలు చేయడం వలన వారికి డబ్బులు ఎక్కువ వస్తాయని ఆశపడి చేస్తారు. ఏ9.ఉప్పరి నాగేంద్ర, వయస్సు 22 సంవత్సరములు, తండ్రి. వెంకట నరసింహుడు, ఇ.నం. 2-143, ఈనగండ్ల, సి. బెళగల్, గుండ్రేవుల, కర్నూల్ జిల్లా, సెల్ నెం. 6301772301. ఏ10.తిరువీధి విష్ణు వర్ధన్, వయస్సు 21 సంవత్సరములు, తండ్రి. శ్రీనివాసులు, ఇ. నం. 5/88, గిరి నగర్, రంగ సముద్రం, కడప జిల్లా, సెల్ నెం.6304162151. ఏ11.వంటేద్దు సాయి లిఖిత్ కుమార్ రెడ్డి, వయస్సు 20 సంవత్సరములు, తండ్రి. నాగి రెడ్డి, ఇ. నం. 1 -91, యస్. తిమ్మాపురం, రైల్వే కొండాపురం మండలం, కడప జిల్లా, పై ముగ్గురు కూడా ప్రస్తుతం కడప నందు కె ఎస్ ఆర్ ఎం కళాశాల నందు నాల్గవ సంవత్సరం ఈసీఇ చదువుకుంటున్నారు. డబ్బులకు ఆశ పడి సైబర్ నేరాల్లో పాల్గొన్నారు. వీరికి ఒక ఫ్రెండ్ గుంటూరు నందు ఇంటర్ చదువు సమయం లో ఫ్రెండ్ అయిన అతను ప్రస్తుతం ఓంగోలు క్యూ ఐఎస్ కాలేజ్ నందు చదువుచున్న అతని ద్వారా ఈ అకౌంట్స్ తెరిస్తే కమీషన్ డబ్బులు వస్తాయి, ఇస్తారు అనే విషయం తెలుసుకున్నారు. మొదలు వీరు వారి అకౌంట్స్ ఇచ్చారు తర్వాత వారి ఫ్రెండ్స్ కు డబ్బులు ఆశ చూపి అకౌంట్స్ వివరాలు డిటిడిసి కొరియర్స్ ద్వారా నవీన్ ముంబాయి కి పంపినారు. ఏ12.పాలబిందెల అఖిల్, వయస్సు 22 సంవత్సరములు, కొమురెల్లి, కుమ్మరిగూడెం, వరదన్నపేట మండలం, కట్రియల్, వరంగల్ జిల్లా, తెలంగాణా రాష్ట్రం. ఇతను ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ఆన్లైన్ జాబ్స్ అవైలబుల్ వున్నాయని ఇంస్టాగ్రామ్ లో వున్న లింక్స్ ను ఓపెన్ చేయగా వాట్సప్ కి పోయినది. వాట్సప్ లో క్రిప్టో కరెన్సీ లో పెట్టుబడి పెట్టేదాని అకౌంట్స్ కావాలని అవతలి వ్యక్తి అడిగినాడు. ఇతను అడిగిన వ్యక్తి కి తన యొక్క బ్యాంకు ఎటిఎం కార్డ్స్ , బ్యాంక్ పాస్ బుక్స్ స్కా చేసి వాట్సాప్ లో పంపినాడు. ఈ విధముగా ఒక అకౌంట్ కు .10,000/- నుండి %=ం%.20,000/- రూపాయలు ఇస్తాడు. డిజిటల్ అరెస్టు అనేది లేదు..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచన. పోలీసు వ్యవస్థ లో డిజిటల్ అరెస్టు అనేది లేదని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సూచించారు. పోలీసులు ఎప్పుడూ వాట్సాప్ కాల్ చేయరని, కేసులో నిందితులైతే నేరుగా ఇంటికి వచ్చి అరెస్టు చేస్తారని తెలిపారు. అనుమానాస్పద కాల్ వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని, లేదా వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ ఫిర్యాదుల వాట్సాప్ నెంబర్ 9121100686 లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయి

**కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనదే: మాగంటి సునీతా**

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ అన్నారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనది, బీఆర్ఎస్‌దే అని ఆమె స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఎన్నికల కౌంటింగ్ అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయని అన్నారు. పోలింగ్ రోజున ఎంతో అరాచకం సృష్టించారని తెలిపారు. ఒక మహిళపై అంతమంది రౌడీయిజం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని అన్నారు. నేను ఏం మాట్లాడినా.. కార్యకర్తలను పరామర్శించినా తప్పుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇవాళ ఉదయం నుంచే కౌంటింగ్ హాలులో ఆడవాళ్లపై కాంగ్రెస్ ర్యాగింగ్ మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. ఒక మహిళపై కాంగ్రెస్ నేతలు రౌడీ రాజకీయం చేశారని అన్నారు. ప్రజలను కాంగ్రెస్ భయభ్రాంతులకు గురిచేసిందని తెలిపారు.

## సోమశిల ఘటనలో వీరమరణం పొందిన పరదేశి నాయుడును స్మరించిన జిల్లా పోలీసులు

**మహబూబ్ నగర్ :** సోమశిల ఘటనలో వీరమరణం పొందిన అప్పటి ఎస్పీ పరదేశి నాయుడు ను శుక్రవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పోలీసులు నివాళులర్పించారు. అయన చిత్రపటానికి , విగ్రహానికి అడిషనల్ ఎస్పీ ఎన్బీ రత్నం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ 1993 నవంబర్ 14న సోమశిల వద్ద జిల్లా ఎస్పీ, సిబ్బంది ప్రయాణిస్తు న్న ప్రభుత్వ బస్సు (ఖీఅ)ను నక్సల్స్ ల్యాండ్ మైన్స్తో పేల్చిన సంఘటనలో పరదేశి నాయుడు, మంది సిబ్బంది వీరమరణం పొందారని అన్నారు. ఈ ఘటనకు నేటితో 32 ఏళ్లు పూర్తైనా ఆ విపరీత దుఃఖం ఇప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఆ సంఘటన పోలీస్ వ్యవస్థలో కలిగించిన బాధాకరమైన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆఅఖీః ఊఖ రమణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజు , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, వుమెన్స్ పీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణయ్య, సిబ్బంది మరియు పాల్గొన్నారు.

## 38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ



**బద్వేల్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో మైథిలి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రూ.38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు.వారు మాట్లాడుతూ.. ప్రజలు వారి యొక్క పనుల కోసం ఇతర గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్లకుండా వారి గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకునేందుకు నూతన సచివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పనులు వేగవంతంగా చేసి అతి త్వరలో గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పుల్లయ్య,ఉపాధి హామీ ఎపిఓ జయరాములు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్ బాల గురువిరెడ్డి, సర్పంచ్ చిన్న ఖాజావలి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, పోలిరెడ్డి,పీరావలీ,కొండారెడ్డి, రోషి రెడ్డి ,వెంకటరామిరెడ్డి, రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం జాయింట్ సెక్రటరీ గా వీర శేఖర్



**దువ్వూరు,నవంబర్ 14 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండలం కానగూడూరు గ్రామానికి చెందిన తెల్లాకుల వీరశేఖర్ ను కడప జిల్లా రజక సంఘం జాయింట్ సెక్రటరీ గా రజక సంఘం నియమించినట్లు ఆయన తెలిపారు.కడప జిల్లా రజక సంఘం చేస్తున్న రజక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని,రజక సంఘాని బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

## వీరబల్లిలో మొక్కల నాటంతో పర్యావరణ పరిరక్షణకు పిలుపు



**వీరబల్లి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** మొక్కల ద్వారానే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రముఖ న్యాయవాది, బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ డి కె ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటించి నీరు పోశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అని, చెట్లు ఎక్కువ ఉన్నచోట మంచి గాలి, వర్షాలు కురిసే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తేనే ప్రకృతి సమతుల్యం, మానవ జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర రెడ్డి, రవి శేఖర్ రెడ్డి, నాగూర్ రెడ్డి, శ్రీహరి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంపై పలు ఫిర్యాదులు.. ఏసీబీ తనిఖీలు

**ఖమ్మం :** ఖమ్మం జిల్లా వైరాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారులు చేపడు తున్న పనులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందటంతో ఈ దాడులు చేశారు. ఏసీబీ డీజీ ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. ముందుగా ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు అను సంధానంగా పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లలపై దాడులు చేసి ఆయా డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సెల్ ఫోన్లను, సబ్ రిజిస్టార్ కార్యాలయ సిబ్బంది అధికారులు సిబ్బంది ఫోన్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఓ సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వద్ద సుమారు రూ. 2.90 లక్షల రూపాయల నగదును ఏసీబీ అధికారులకు లభించినట్లు తెలిసింది. ఓ డాక్యుమెంట్ రైటర్ తనకు అప్పు ఇచ్చిన వ్యక్తికి తిరిగి ఆ నగదును ఇచ్చేందుకు తీసుకువచ్చినట్లు తెలిసింది. ఆ నగదుకు సంబంధించిన అన్ని ఆధారాలను అధికారులకు సదరు డాక్యుమెంట్ రైటర్ చూపించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏసీబీ ఏసీపీ రమేష్ మాట్లాడుతూ వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై పలు ఫిర్యాదులు అందుతుండటంతో ఆఫీస్ మీద ఈ దాడులు చేశామని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ చేపించిన, తయారు చేసిన, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయిన

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com